

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | మంగళవారం 02-12-2025 | సంపుటి - 25 | సంచిక -195 | రూ : 4 | పేజీలు: 8


## సభలో... డ్రామాలు వద్దు..

### పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ముందు విపక్షాలకు ప్రధాని మోదీ హితవు

- పార్లమెంటులో డ్రామాలు కాకుండా విధానాలపై చర్చ జరగాలన్న ప్రధాని
- విపక్షాలు ఓటమి బాధ నుంచి బయటపడి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచన
- కొత్తగా ఎన్నికైన, యువ ఎంపీలకు మాట్లాడే అవకాశం కల్పించాలని వ్యాఖ్యలు

2లో





2లో

## హైదరాబాద్ మెట్రోలో సెక్యూరిటీ గార్డులుగా 20 మంది ట్రాన్స్‌జెండర్లు

### భద్రతా సిబ్బందిగా ట్రాన్స్‌జెండర్లకు కీలక బాధ్యతలు

- శిక్షణ పూర్తి చేసుకుని సోమవారం నుంచి విధుల్లోకి
- మహిళల భద్రత, సామాజిక సాధికారతకు పెద్దపీట
- తెలంగాణ ప్రభుత్వ సమ్మిళిత విధానాలకు అనుగుణంగా చర్యలు

## మరో కేసులో బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు జైలు శిక్ష



2లో

- భూ కేటాయింపుల కుంభకోణంలో షేక్ హసీనాకు ఐదేళ్ల జైలు శిక్ష
- ఆమె సోదరి షేక్ రెహానాకు ఏడేళ్లు, మేనకోడలికి రెండేళ్ల శిక్ష
- ఇదే కేసులో మరో 14 మందికి ఐదేళ్ల చొప్పున జైలు విధించిన కోర్టు
- ఇవన్నీ రాజకీయ ప్రేరేపిత కేసులని ఖండించిన హసీనా కుటుంబం

## తిరుపతిలోని హోటళ్లకు బాంబు బెదిరింపులు..

### కపిలతీర్థం వద్ద ఉన్న రెండు హోటళ్లకు బెదిరింపులు

- రంగంలోకి దిగిన బాంబు, డాగ్ స్క్వాడ్ బృందాలు
- ఇటీవలే కలెక్టరేట్, టీటీడీకి కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చిన వైనం



2లో

## తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు హాజరుకండి

### పారిశ్రామికవేత్తలకు మంత్రి అజారుద్దీన్ పిలుపు



2లో

- హైదరాబాద్‌లో జరిగిన బీటీ గోల్ఫ్ 2025–26 ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా మంత్రి అజారుద్దీన్
- డిసెంబర్ 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ
- ఈ సదస్సుకు హాజరుకావాలని పారిశ్రామికవేత్తలకు పిలుపు
- సీఎం రేవంత్ రెడ్డి ట్రిలియన్ డాలర్ల లక్ష్యంలో ఇదో కీలక అడుగని వెల్లడి



2లో

## శ్రీకాకుళం జిల్లాలో డయేరియా కేసులు..

### ఆరా తీసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

- జిల్లాలోని సంతబొమ్మాళి మండలం తాళ్లవలస గ్రామంలో డయేరియా కేసులు
- గ్రామంలోని పరిస్థితిని వివరించిన వైద్యారోగ్య శాఖ అధికారులు

## ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు..



2లో

# తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనానికి రికార్డు స్థాయిలో స్పందన

తిరుమల, , డిసెంబర్ 1 (భారత శక్తి): శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనానికి భక్తుల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఈ ఏడాది డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు పది రోజుల పాటు జరిగే దర్శనాల కోసం 24 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) జారీ చేసిన 1.80 లక్షల టోకెన్లకు గాను, ఏకంగా 24,05,237 మంది భక్తులు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకున్నారు. ఇది వైకుంఠ ద్వార దర్శనంపై భక్తులకు ఉన్న అపారమైన భక్తివిశ్వాసాలకు నిదర్శనంగా నిలుస్తోంది. అత్యంత కీలకమైన వైకుంఠ ఏకాదశి (డిసెంబర్ 30), ద్వాదశి (డిసెంబర్ 31), నూతన సంవత్సరం (జనవరి 1) రోజులకు సంబంధించిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ముగిసిందని టీటీడీ అధికారులు తెలిపారు. ఈ మూడు రోజులకు గాను 9.6 లక్షల రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. ఈ టోకెన్లను డిసెంబర్ 2న ఎలక్ట్రానిక్ డిప్ (లాటరీ) పద్ధతిలో భక్తులకు కేటాయించనున్నారు. అత్యధికంగా టీటీడీ మొబైల్ యాప్ ద్వారా 13.4 లక్షల మంది, వెబ్‌సైట్ ద్వారా 9.3 లక్షల మంది, ఏపీ ప్రభుత్వ వాట్సాప్ సేవ ద్వారా 1.5 లక్షల మంది నమోదు చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇక మిగిలిన ఏడు రోజులకు (జనవరి 2 నుంచి 8 వరకు) సంబంధించిన సర్వదర్శనం యథావిధిగా కొనసాగుతుంది. ఈ తేదీలకు గాను రోజుకు 15 వేల చొప్పున రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టోకెన్లను, వెయ్యి శ్రీవాణి ట్రస్ట్ టికెట్లను డిసెంబర్ 5న ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు. స్థానికుల కోసం జనవరి 6, 7, 8 తేదీలకు రోజుకు 5 వేల చొప్పున టోకెన్లను డిసెంబర్ 10న అందుబాటులో ఉంచుతారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ, ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ స్పష్టం చేసింది.

## తిరుపతిలోని హోటళ్లకు బాంబు బెదిరింపులు...

తిరుపతి, డిసెంబర్ 1 (భారత శక్తి): ప్రముఖ ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం సృష్టించాయి. నగరంలోని పలు హోటళ్లను లక్ష్యంగా చేసుకుని గుర్తు తెలియని వ్యక్తులు ఈమెయిల్స్ ద్వారా హెచ్చరికలు పంపారు. దీంతో హోటళ్ల యాజమాన్యాలు తీవ్ర ఆందోళనకు గురై వెంటనే పోలీసులకు సమాచారం అందించాయి. వివరాల్లోకి వెళితే, తిరుపతిలోని కపిలతీర్థం సమీపంలో ఉన్న రెండు హోటళ్లకు బాంబు పెట్టినట్లు బెదిరింపు మెయిల్స్ అందాయి. ఈ సమాచారం అందుకున్న హోటళ్ల నిర్వాహకులు అప్రమత్తమై పోలీసులను ఆశ్రయించారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో ఆయా హోటళ్లకు చేరుకున్నారు. అక్కడ తనిఖీలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తులను ప్రశ్నించారు. అయితే, అక్కడ ఎలాంటి బాంబులు లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కొన్ని రోజుల క్రితమే తిరుపతి కలెక్టరేట్ కార్యాలయం, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కార్యాలయం, రైల్వే స్టేషన్‌కు కూడా ఇలాగే ఈమెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు రావడం గమనార్హం. అప్పుడు కూడా పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఇప్పుడు మళ్లీ హోటళ్లను లక్ష్యంగా చేసుకోవడంతో ఇది ఆకతాయిల పనే అని పోలీసులు అనుమానిస్తున్నారు. వరుస ఘటనల నేపథ్యంలో ఈ మెయిల్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయనే దానిపై పోలీసులు దృష్టి సారించారు.

## హైదరాబాద్ మెట్రోలో సెక్యూరిటీ గార్డులుగా 20 మంది ట్రాన్స్‌జెండర్లు

హైదరాబాద్, డిసెంబర్ 1 (భారత శక్తి): హైదరాబాద్ మెట్రో రైల్ సామాజిక సమ్మిళితత్వం దిశగా ఒక కీలక నిర్ణయం తీసుకుంది. సమాజంలో సమాన అవకాశాలు కల్పించే లక్ష్యంతో 20 మంది ట్రాన్స్‌జెండర్లను భద్రతా సిబ్బందిగా నియమించింది. ప్రత్యేక శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న వీరంతా సోమవారం నుంచి ఎంపిక చేసిన మెట్రో స్టేషన్లు, రైళ్లలో తమ విధులను ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వ సమ్మిళిత విధానాలు, అణగారిన వర్గాల సాధికారతకు అనుగుణంగా ఈ నియామకాలు చేపట్టినట్లు హైదరాబాద్ మెట్రో యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రతిరోజూ సుమారు 5 లక్షల మంది ప్రయాణించే హైదరాబాద్ మెట్రోలో దాదాపు 30 శాతం మంది మహిళలే ఉంటారు. వారి భద్రత, సౌకర్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఈ నియామకాలతో భద్రతా వ్యవస్థ మరింత పటిష్ఠం అవుతుందని యాజమాన్యం విశ్వాసం వ్యక్తం చేసింది. కొత్తగా విధుల్లో చేరిన ఈ సిబ్బంది మెట్రో స్టేషన్లలోని సాధారణ ప్రాంతాలతో పాటు, ప్రత్యేకంగా మహిళల కోసం కేటాయించిన కోచ్‌లలో భద్రతను పర్యవేక్షిస్తారు. ప్రయాణికులకు సమాచారం అందించడం, దిశానిర్దేశం చేయడం, బ్యాగేజ్ స్కానర్ల వద్ద పర్యవేక్షణ వంటి బాధ్యతలను నిర్వర్తిస్తారు. ఈ చొరవ ద్వారా అణగారిన వర్గాలకు ఉపాధి కల్పించడంతో పాటు, ప్రయాణికులకు సురక్షితమైన వాతావరణాన్ని అందించడమే ముఖ్య ఉద్దేశమని హైదరాబాద్ మెట్రో స్పష్టం చేసింది. ఈ నిర్ణయం సామాజిక సాధికారతకు ఒక బలమైన సంకేతమని, మెట్రో వ్యవస్థపై మహిళల భద్రత, ప్రజల విశ్వాసాన్ని పెంచే దిశగా వేసిన కీలక అడుగు అని పేర్కొంది.

## ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు..

ఢిల్లీ, డిసెంబర్ 1 (భారత శక్తి): పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యాయి. లోక్‌సభ, రాజ్యసభ సమావేశమైన వెంటనే, ఇటీవల మరణించిన సభ్యులకు ఉభయ సభలు సంతాపం ప్రకటించాయి. ఈ సమావేశాల్లో 14 కీలక బిల్లులను ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవ్వగా, పలు ప్రజా సమస్యలపై అధికార పక్షాన్ని నిలదీసేందుకు విపక్షాలు వ్యూహాలు సిద్ధం చేశాయి. ఈ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్, ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటు, అణు ఇంధనం, కార్పొరేట్, బీమా, జాతీయ రహదారుల సవరణ వంటి ముఖ్యమైన బిల్లులను సభ ముందుకు తీసుకురానుంది. వీటి ద్వారా పలు సంస్కరణలు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు, కొత్తగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు, ఢిల్లీలో జరిగిన పేలుడు, జాతీయ భద్రత, పెరుగుతున్న కాలుష్యం, రైతులకు కనీస మద్దతు ధర వంటి అంశాలపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని ప్రతిపక్షాలు నిర్ణయించాయి. ఈ క్రమంలో, ఓటర్ల జాబితా సవరణపై చర్చించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ లోక్‌సభలో వాయిదా తీర్మానం ప్రవేశపెట్టింది. కాగా, కొత్త ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన రాధాకృష్ణన్ అధ్యక్షతన రాజ్యసభ సమావేశాలు జరగడం ఇదే తొలిసారి. డిసెంబర్ 19 వరకు జరగనున్న ఈ సమావేశాలు మొత్తం 15 రోజుల పాటు కొనసాగుతాయి.

## శ్రీకాకుళం జిల్లాలో డయేరియా కేసులు..

శ్రీకాకుళం, డిసెంబర్ 1 (భారత శక్తి): శ్రీకాకుళం జిల్లా, సంతబొమ్మాళి మండలం, తాళ్లవలస గ్రామంలో డయేరియా కేసులు నమోదు కావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. గ్రామంలోని పరిస్థితిని వైద్యారోగ్య శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. తాళ్లవలస గ్రామంలో శనివారం రాత్రి, ఆదివారం ఉదయం వరకు ఆరుగురు వ్యక్తులు అస్వస్థతకు గురవగా వారిని టెక్కలి ఆసుపత్రికి తరలించామని చెప్పారు. సోమవారం మరో ముగ్గురు ఆసుపత్రిలో చేరినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. బాధితులంతా వేర్వేరు కుటుంబాలకు చెందినవారని, ప్రస్తుతం ఆసుపత్రిలో ఐదుగురు చికిత్స తీసుకుంటున్నారని, వారు కోలుకుంటున్నారని తెలిపారు. ఇందులో ముగ్గురు డిశ్చార్జ్ అయినట్లు వెల్లడించారు. చిన్నారావు (70) అనే వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. చిన్నారావు మృతికి డయేరియా కారణం కాదని వైద్యారోగ్య శాఖ అధికారులు తెలిపారు. చిన్నారావు మూత్రపిండాల వ్యాధితో బాధపడేవాడని, మల్టీ ఆర్గాన్ డిస్‌ఫంక్షన్ వల్ల గుండెపోటు వచ్చి మృతి చెందాడని వైద్యులు నిర్ధారించినట్లు అధికారులు తెలిపారు. గ్రామంలో ఒక బావి ద్వారా 5 పబ్లిక్ కుళాయిలకు, మరో 2 చేతి పంపుల ద్వారా నీటి సరఫరా జరుగుతోందని వివరించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా ఈ నీటిని పరీక్షించగా ఎక్కడా కలుషితం లేదని, నీరు తాగడానికి సురక్షితమేనని తేలిందని అధికారులు చెప్పారు. అయినప్పటికీ, ముందు జాగ్రత్త చర్యగా బావి నుంచి నీటి సరఫరాను నిలిపివేశామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లా పంచాయతీ అధికారి, ఎస్‌ఈ (ఆర్‌డబ్ల్యూఎస్) క్షేత్రస్థాయిలోనే ఉండి పారిశుద్ధ్యం, నీటి సరఫరాను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. డయేరియా ప్రబలడానికి గల అసలు కారణాన్ని కనుగొనేందుకు డిప్యూటీ డీఎంహెచ్ఓ, ఎపిడెమియాలజిస్ట్ గ్రామంలోనే ఉండి పరిశీలిస్తున్నారని అధికారులు తెలిపారు. వైద్య బృందాలు ఇంటింటికీ వెళ్లి పరీక్షలు నిర్వహిస్తున్నాయని అధికారులు తమ నివేదికలో పేర్కొన్నారు. తాళ్లవలస గ్రామస్థులు ఎందుకు అనారోగ్యం పాలవుతున్నారో గుర్తించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రామస్థులకు సరఫరా అయ్యే నీటిలో ఎక్కడైనా మలినాలు కలుస్తున్నాయా లేక ఇతర కారణాలా అనేది విశ్లేషించాలని సూచించారు. గ్రామస్థులందరికీ సురక్షితమైన మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవడంతోపాటు సమీప గ్రామాలపైనా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.



## తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు హాజరుకండి

హైదరాబాద్ , డిసెంబర్ 1 (భారత శక్తి): హైదరాబాద్‌లో నిర్వహించిన 'బీటీ గోల్ఫ్ హైదరాబాద్ 2025-26' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, పారిశ్రామికవేత్తలకు కీలక ఆహ్వానం పలికారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దార్శనికతలో భాగంగా, డిసెంబర్ 8, 9 తేదీల్లో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు పరిశ్రమల అధినేతలు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా అజారుద్దీన్ మాట్లాడుతూ.. బీటీ గోల్ఫ్ ఈవెంట్ ప్రతిభ, స్నేహభావం, వ్యాపార సంబంధాలను పెంపొందించడానికి ఒక అద్భుతమైన వేదిక అని ప్రశంసించారు. టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన వారందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, అందులో భాగంగానే గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నామని అజారుద్దీన్ వివరించారు. ఈ సదస్సు రాష్ట్ర అభివృద్ధిలో ఒక ముఖ్యమైన ముందడుగు అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.



## మరో కేసులో బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు జైలు శిక్ష

బంగ్లాదేశ్, డిసెంబర్ 1 (భారత శక్తి): బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాకు మరో అవినీతి కేసులో ఎదురుదెబ్బ తగిలింది. పూర్బాచల్ న్యూ టౌన్ ప్రాజెక్టులో భూముల కేటాయింపులో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఢాకాలోని ప్రత్యేక కోర్టు ఆమెకు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. సోమవారం ఈ సంచలన తీర్పును వెలువరించింది. ఇదే కేసులో హసీనా సోదరి షేక్ రెహానాకు ఏడేళ్లు, ఆమె మేనకోడలు, బ్రిటిష్ ఎంపీ తులిప్ సిద్ధిఖీకి రెండేళ్ల జైలు శిక్షను కోర్టు ఖరారు చేసింది. ఢాకా స్పెషల్ జడ్జి కోర్టు 4 న్యాయమూర్తి ఎండీ రబియుల్ ఆలం ఈ తీర్పును ప్రకటించారు. నిందితులు ముగ్గురూ కోర్టుకు హాజరు కాలేదు. కేసులో మరో 14 మంది నిందితులకు కూడా తలా ఐదేళ్ల జైలు శిక్ష పడింది. దోషులైన 17 మందికి లక్ష బంగ్లాదేశ్ టాకాల చొప్పున జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారు. బంగ్లాదేశ్ అవినీతి నిరోధక కమిషన్ (ఏసీసీ) ఈ భూ కేటాయింపుల వ్యవహారంపై మొత్తం ఆరు కేసులు దాఖలు చేసింది. కాగా, ఇదే తరహా అవినీతి ఆరోపణలపై గత నవంబర్ 27న కూడా మరో కోర్టు హసీనాకు 21 ఏళ్ల జైలు శిక్ష విధించింది. అటు, అల్లర్ల సందర్భంగా మానవత్వానికి వ్యతిరేకంగా ఆదేశాలు ఇచ్చి వందలాది మరణాలకు కారణమయ్యారన్న కేసులో ఆమెకు మరణశిక్ష విధించడం తెలిసిందే. తాజా తీర్పుపై షేక్ హసీనా కుటుంబ సభ్యులు తీవ్రంగా స్పందించారు. తమపై మోపిన అవినీతి ఆరోపణలన్నీ నిరాధారమైనవని, రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నవని ఓ ప్రకటనలో ఖండించారు. "మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఏసీసీని నియంత్రిస్తోంది. పక్షపాత సాక్ష్యాలతో మమ్మల్ని ఇరికించాలని చూస్తున్నారు. కనీసం మా వాదన వినిపించే అవకాశం కూడా ఇవ్వలేదు" అని వారు ఆరోపించారు. హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీ కూడా ఈ కేసులను రాజకీయ కక్ష సాధింపు చర్యలుగా అభివర్ణించింది.

### సభలో డ్రామాలు వద్దు... పార్లమెంటు శీతాకాల సమావేశాలకు

## ముందు విపక్షాలకు ప్రధాని మోదీ హితవు

ఢిల్లీ, డిసెంబర్ 1 (భారత శక్తి): పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సభలో డ్రామాలు వద్దని, దేశానికి అవసరమైన 'డెలివరీ' (ఫలితాలు) పైనే దృష్టి పెట్టాలని సోమవారం స్పష్టం చేశారు. నినాదాలు చేయడానికి బయట చాలా వేదికలు ఉన్నాయని, పార్లమెంటును మాత్రం విధాన రూపకల్పనకు పరిమితం చేయాలని ఆయన గట్టిగా సూచించారు. సమావేశాల ప్రారంభానికి ముందు మీడియా ఎదుట మాట్లాడిన ప్రధాని, ఫలవంతమైన చర్చలు జరగాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. ఈ శీతాకాల సమావేశాలు కేవలం ఒక సంప్రదాయం కాదని, దేశాన్ని శరవేగంతో ప్రగతి పథంలో నడిపించే ప్రయత్నాలకు కొత్త శక్తినిచ్చే మార్గమని ప్రధాని అన్నారు. "భారతదేశం ప్రజాస్వామ్య స్ఫూర్తితో జీవిస్తోంది. ఇటీవలి బీహార్ ఎన్నికల్లో భారీగా పోలైన ఓటింగ్, ముఖ్యంగా మహిళల భాగస్వామ్యం పెరగడం ప్రజాస్వామ్యంపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని బలపరిచింది. ప్రజాస్వామ్యం ద్వారా ఫలితాలు సాధించగలమని భారత్ నిరూపించింది. ప్రపంచం మన ప్రజాస్వామ్య, ఆర్థిక వ్యవస్థల బలాన్ని నిశితంగా గమనిస్తోంది" అని ఆయన వివరించారు. విపక్షాల వైఖరిని ప్రధాని తీవ్రంగా తప్పుబట్టారు. "దేశం కోసం పార్లమెంటు ఏం ఆలోచిస్తోంది, ఏం చేయాలనుకుంటోంది అనే దానిపై ఈ సమావేశాల్లో దృష్టి సారించాలి. ఇటీవలి ఎన్నికల ఓటమి బాధ నుంచి విపక్షాలు బయటకు వచ్చి, తమ బాధ్యతను నిర్వర్తించాలి. కానీ దురదృష్టవశాత్తూ కొన్ని రాజకీయ పార్టీలు తమ ఓటమిని అంగీకరించలేకపోతున్నాయి" అని మోదీ విమర్శించారు. బీహార్ ఎన్నికలు ముగిసి రోజులు గడిచినా, వారి మాటలు వింటుంటే ఓటమి బాధ ఇంకా వదిలినట్టు లేదని ఆయన ఎద్దేవా చేశారు. సభలో కొత్తగా ఎన్నికైన, యువ ఎంపీలకు మాట్లాడే అవకాశం లభించడం లేదని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. "తొలిసారి ఎన్నికైన వారు, యువతరం ఎంపీలు సభలో మాట్లాడలేకపోతున్నారు. తమ ప్రాంత సమస్యలను వినిపించలేకపోతున్నారు. దేశాభివృద్ధికి అనుకూలంగా మాట్లాడినా వారిని అడ్డుకుంటున్నారు. వారికి అవకాశం కల్పించడం మనందరి బాధ్యత" అని ఆయన అన్నారు. "డ్రామాలు చేయడానికి చాలా చోట్లున్నాయి, ఎవరైనా అక్కడ చేసుకోవచ్చు. కానీ ఇక్కడ జరగాల్సింది డెలివరీ, డ్రామా కాదు. నినాదాలు చేయడానికి దేశం మొత్తం ఉంది. ఎక్కడ ఓడిపోయారో అక్కడ నినాదాలు చేశారు, రేపు ఎక్కడ ఓడిపోతారో అక్కడ కూడా చేయొచ్చు. కానీ పార్లమెంటులో మాత్రం విధానాలపైనే దృష్టి పెట్టాలి" అని ప్రధాని ఘాటుగా వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో నెగిటివిటీ పనికొస్తుందేమో గానీ, దేశ నిర్మాణానికి సానుకూల దృక్పథమే అవసరమని ఆయన హితవు పలికారు. కొన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలు ప్రజా వ్యతిరేకత కారణంగా సొంత రాష్ట్రాల్లో పర్యటించలేని స్థితిలో ఉన్నాయని, అలాంటి పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు.

# అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

* **వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి**



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ వన్ ,కమల ప్రసన్న నగర్ లో రూ. 35 లక్షలతో జరుగుతున్నటువంటి సిమెంట్ రోడ్డు పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజా దేవి మాట్లాడుతూ సిమెంట్ రోడ్డు పనులను వీలైనంత తొందరగా నాణ్యతతో వేసి క్యూరింగ్ కూడా చేసే విధంగా చూడాలని ఏఈ నిఖిల్ ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ నిఖిల్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కుల పెద్ద భాస్కరరావు, శ్రీశైలం గౌడ్, ఆంజనేయులు, వెంకటేష్ గౌడ్, చలమయ్య, జగదీష్ గౌడ్, రవీందర్ రావు, విద్యాసాగర్, మోహన్ రావు, జై, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, శ్రీధర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన బందోబస్తు

* **900 మందితో భద్రతా ఏర్పాట్లు : ఎస్పీ రోహిత్ రాజు**




ప్రజా స్ఫూర్తిభద్రాద్రి కొత్తగూడెం: పాల్వంచ, నవభారత్‌లోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో పోలీసు అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. సీఎం పర్యటన సందర్భంగా 15 సెక్టార్లుగా బందోబస్తును విభజించి, ప్రతి సెక్టార్‌కు ఒక డీఎస్పీని ఇన్‌చార్జ్‌గా నియమించినట్లు తెలిపారు. అదనపు ఎస్పీలు - 1, డీఎస్పీలు - 5,సీఐలు - 30,ఎస్సైలు - 62,ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు - 300,హోంగార్డులు - 160,స్పెషల్ పార్టీలు - 7, ఏఆర్ ప్లాటూన్లు - 2 విధుల్లో పాల్గొని మొత్తం 900 మంది పోలీసు సిబ్బంది బందోబస్తు చేపడతారని తెలిపారు.ప్రత్యేక భద్రతా బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తాయని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనిస్తే తక్షణమే పై అధికారులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. విధుల్లో ఉన్న ప్రతి ఒక్కరూ పూర్తి బాధ్యతతో పని చేయాలని ఆదేశించారు.

# ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఎయిడ్స్ ర్యాలీ




ప్రజా స్ఫూర్తి, ఇల్లందు:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ రామలింగేశ్వర రావు ఆజ్ఞ మేరకు ఇంచార్జి ప్రిన్సిపాల్ నీరజ సారధిగా స్టూడెంట్స్ కౌన్సిలింగ్ , ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1 & 2 ఆధ్వర్యంలో వాలంటీర్స్, స్టూడెంట్స్ ఎయిడ్స్ పై ర్యాలీ తో పాటు జగదాంబ సెంటర్ లో మానవహారం నిర్వహించారు. ఎయిడ్స్ నిర్మూలించాలని నినాదాలు చేశారు. ర్యాలీని స్టూడెంట్స్ కౌన్సిలర్, ఎన్ ఎస్ ఎస్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ ప్రసాద్ బాబు, ఎన్ ఎస్ ఎస్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ తోర్తి జాన్ నిర్వహించగా అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది , విద్యార్థులు మానవహారం ,ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు, చివరిగా ఎయిడ్స్ పై ఇల్లందు మండల ప్రజలకు అవగాహన కల్పించి, నివారించుటకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేసారు.

# సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి



యాదాద్రి భువనగిరి, ప్రజాస్ఫూర్తి: యాదగిరిగుట్ట పట్టణ బీజేపీ ఆధ్వర్యం లో పాత గుండ్లపల్లి బీసీ కాలని లోని పలు సమస్యల మీద సోమవారం ఉదయం 11 గంటలకు 4, 5, 6 వార్డులను పర్యటించి సమస్యలను గుర్తించి మున్సిపల్ కమిషనర్ ని కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ పేరుకే మున్సిపల్ కాని సమస్యల దిబ్బగా ఉంది.ఈ కింది సమస్యల మీద మెమోరాండం ఇవ్వడం జరిగింది

# జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి చేపట్టిన మహాధర్నా విజయవంతం చేయాలి

* **టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కె. శ్రీకాంత్ రెడ్డి**



ఎల్ బి.నగర్, (ప్రజాస్ఫూర్తి) : ఈ నెల 3 వ తేదిన హైదరాబాద్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కె. శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యూ జె) ఆధ్వర్యంలో ఈ నెల 3న నిర్వహించే ధర్నా కార్యక్రమం సంబంధించిన కర పత్రాన్ని ఆయనతో పాటు జిల్లా కార్యదర్శి మేకల సత్య నారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు ప్రవీణ్ కుమార్ , జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ మొగిలి, హెల్త్ క్యాంపు కన్వీనర్ శేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్యామ్ ప్రసాద్ జోన్ ఇంచార్జీ లు దశరథ. శ్రీనివాస్ లు పాల్గొని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. జర్నలిస్ట్ జీవితాలు గత పుష్కర కాలంలో ఏ మాత్రం మెరుగుపడలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పొందిన ఆరోగ్య భీమా వంటి సౌకర్యాలు సైతం అందకుండా పోయాయన్నారు. 10 ఏళ్ల పాలనలో టిఆర్ఎస్ ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అదే బాటలో పయనిస్తుందన్నారు. జర్నలిస్టులకు అక్రెడిషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయాలన్నారు. ఆరోగ్య భీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలన్నారు. అరులైన జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని తెలిపారు. వృత్తి కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని, సంక్షోభంలో ఉన్న చిన్న మధ్యతరగతి పత్రికలను ఆదుకోవాలి అనే అంశాల ఆరోగ్య భీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలి అరులైన జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలు మంజూరు చేసి వృత్తి కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. సంక్షోభంలో ఉన్న చిన్న మధ్యతరగతి పత్రికలను ఆదుకోవాలన్నారు. జర్నలిస్టుల డిమాండ్ల పై ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జర్నలిస్టులు అందరూ ధర్నాలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి మన సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మల్లేష్ గౌడ్, గణేష్, శ్రీనివాస్, శ్రీనివాస్ రావు, మహేష్, ఉదయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు నామినేషన్ల సందడి...

- **ర్యాలీల, టపాసులు, డప్పు చప్పుళ్లతో హోరెత్తించిన అభ్యర్థులు..**




అందోలు, ప్రజాస్ఫూర్తి: రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఊపందుకుంది. పల్లెల్లో ఎన్నికల వాతావరణం నెలకొనగా, సర్పంచి, వార్డు సభ్యుల పదవులకు పోటీ చేసేందుకు అభ్యర్థులు పెద్ద సంఖ్యలో ముందుకు వస్తున్నారు. నామినేషన్ల స్వీకరణకు మంగళవారం గడువు ముగియనుండటంతో ఈ ప్రక్రియ మరింత ఊపందుకుంది. రెండో రోజైన సోమవారం ఒక్కరోజే అందోలు మండలంలో సర్పంచి పదవుల కోసం 74 నామినేషన్లు, 268 వార్డు సభ్యులకు నామినేషన్లు, వట్‌పల్లి మండలంలో సర్పంచ్ స్థానాలకు 47 నామినేషన్లు, వార్డు స్థానాలకు 156 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు తెలిపారు. బిజిలీపూర్ గ్రామ ఉన్నత విద్యావంతురాలు ప్రైవేట్ కళాశాల లెక్చరర్ మహానంద సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. మొదటి రోజు అంతంత మాత్రంగానే నామినేషన్లు రాగా రెండవ రోజు సర్పంచి స్థానాలకు అదేవిధంగా, వార్డు సభ్యుల పదవులకు నామినేషన్ల పర్వం జోరందుకుంది. నామినేషన్ల ప్రక్రియకు మంగళవారం చివరి రోజు కావడంతో, అభ్యర్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణల తర్వాత బరిలో నిలిచే తుది అభ్యర్థుల జాబితా వెలువడనుంది.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం

- **రేపు హైదరాబాద్‌లో మహాధర్నా**

టియుడబ్ల్యూజె మండల అధ్యక్షుడు అవదూత శేఖర్

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని టియుడబ్ల్యూజె మండల అధ్యక్షుడు అవదూత శేఖర్ అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద మండలంలోని జర్నలిస్టులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో గత 12 సంవత్సరాల కాలంలో అత్యంత నిరాదారణకు గురైన వర్గం ఏదైనా ఉందంటే అది జర్నలిస్టులేనని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన జర్నలిస్టుల జీవితాలు గత పుష్కర కాలంలో ఏ మాత్రం మెరుగు పడలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రిడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయాలని, ఆరోగ్య బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, వృత్తి కమిటీలు వెంటనే ఏర్పాటు చేయాలని, సంక్షోభంలో ఉన్న చిన్న, మధ్య తరగతి పత్రికలను ఆదుకోవాలని, అదేవిధంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రేపు హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్‌లోని రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద టియుడబ్ల్యూజె మహాధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. మండలంలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, మండల గౌరవ అధ్యక్షులు మైలారం, సభ్యులు దేవరాజు, రాజేష్, రవి, రాజు, సంతోష్, బాబు జర్నలిస్టులున్నారు.

# నూతన అధ్యక్షునిగా ఎన్నికైన పాశం సంజయ్ బాబుకు ఘన సన్మానం



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: మత్స్య పారిశ్రామిక సహకార సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన పాశం సంజయ్ బాబు ముదిరాజ్ ను చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లక్కారంలోని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, మునుగోడు ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్, చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మొగుదాల రమేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, బత్తుల విప్లవ కుమార్, గోపనబోయిన మహేష్ యాదవ్, వీరమల్ల సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల చెరువును పర్యాటక కేంద్రగా మారుస్తా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని నల్ల చెరువు సుందరీకరణ పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య భూమీ పూజ చేశారు. నల్ల చెరువును అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రగా మారుస్తానని,,స్థానికులకు మార్నింగ్ వాక్ చేసేవిధంగా,ఒక ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలాగా ఏర్పాటు చేయడం కోసం, ఈ చెరువు సుధారికరణ పనుల ప్రారంభించటం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో భారత్ గౌడ్, ముక్కెర్ల మల్లేష్, బాంధరపు భిక్షపతి, గోలికర్ రాజేష్, ఎరుకాల హెమెందర్, మున్సిపల్ కమిషనర్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో తొలి భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయం రేపు ప్రజలకు అంకితం

* **చారిత్రాత్మక ఘట్టానికి సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ**
* **ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. యూనివర్సిటీ ప్రాంగణంలోని మౌలిక సదుపాయాలు, విభాగాల ఏర్పాట్లు, ఆతిథ్య సదుపాయాలు, భద్రత, సభాస్థలి ఏర్పాట్లు, రవాణా నిర్వహణ వంటి అంశాలను శాఖల అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. మంగళవారం జరగనున్న ప్రారంభోత్సవం సందర్భంగా ఏ లోపం ఉండకుండా సమన్వయంతో పనిచేయాలని సంబంధిత విభాగాలకు ఆయన ప్రత్యేక సూచనలు జారీ చేశారు. దేశంలోనే తొలి పూర్తిస్థాయి భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయంగా అవతరించబోయే ఈ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ ప్రారంభోత్సవానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పర్యవేక్షణలో పూర్తయ్యాయి. రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ యూనివర్సిటీ అధికారికంగా ప్రజలకు అంకితం కానుంది. మౌలిక సదుపాయాలతో ప్రకాశవంతంగా తీర్చిదిద్దిన యూనివర్సిటీ ప్రాంగణం ప్రాంతీయ గౌరవాన్ని మరింత పెంచింది.కొత్తగూడెం ప్రాంతం విస్తారంగా కలిగిన బొగ్గు గనులు, ఖనిజ వనరులు, భూమి అంతర్గత నిర్మాణాలకు సంబంధించిన విశిష్టతల నేపథ్యంలో, గతంలో స్థాపించబడిన మైనింగ్ ఇంజినీరింగ్ కాలేజీని ఆధునిక భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయంగా మార్చడం రాష్ట్రప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనం. ఈ విద్యాసంస్థ ఏజెన్సీ ప్రాంతాల విద్యార్థులతో పాటు దేశమంతటా ఉన్న విద్యార్థులకు అత్యున్నత శాస్త్రీయ పరిశోధనా అవకాశాలను అందించనుంది.జియాలజీ, జియోఫిజిక్స్, జియోకెమిస్ట్రీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్ వంటి కీలక విభాగాలతో కూడిన ప్రత్యేక కోర్సులు ఏర్పాటు చేయబడుతున్నాయి. వీటి ద్వారా ఖనిజ అన్వేషణ, భూకంప శాస్త్రం, హైడ్రోజియాలజీ, జలవనరుల నిర్వహణ, విపత్తు నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో విద్యార్థులు ప్రామాణిక జ్ఞానం, ఆధునిక పరిశోధనా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం లభించనుంది. కోల్ మైన్స్ కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్న కొత్తగూడెం ప్రాంత ప్రత్యేక అవసరాలను దృష్టిలో ఉంచుకుని, భూకంప విశ్లేషణ, వరదల అధ్యయనం, భూగర్భ జలాల పరిశోధన, ఖనిజ సంపద అన్వేషణకు శాస్త్రీయ వేదికగా ఈ విశ్వవిద్యాలయం నిలవనుంది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయం స్థాపన తెలంగాణ విద్యా రంగంలో చారిత్రాత్మక ఘట్టం అని అన్నారు. ఈ ప్రాంత భౌగోళిక ప్రత్యేకతలు, ఖనిజ సంపద, పర్యావరణ వైవిధ్యం భూవిజ్ఞాన రంగానికి అమూల్యమైన వనరు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం భవిష్యత్ తరాలకు శాస్త్రీయ ప్రపంచంలో కొత్త అవకాశాలను సృష్టిస్తుంది అని తెలిపారు. భూగర్భ జలాలు, ఖనిజ సంపద నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, విపత్తు నిర్వహణ వంటి కీలక రంగాలకు నిపుణులను తీర్చిదిద్దడంలో ఈ వర్సిటీ కేంద్ర పాత్ర పోషిస్తుంది అని అన్నారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ తెలంగాణ శాస్త్రీయ అభివృద్ధి ప్రయాణంలో కొత్త అధ్యాయాన్ని రాసే చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి తెలిపారు. రేపటి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పరిశీలన లో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే టీయుడబ్ల్యూజే యూనియన్ లక్ష్యం

*** శామీర్ పేట మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేసిన జిల్లా అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్**





శామీర్ పేట, ప్రజాస్ఫూర్తి : జర్నలిస్టుల సంక్షేమమే టీయూడబ్ల్యూజే యూనియన్ ధ్యేయమని టి యూడబ్ల్యూజే యూనియన్ జిల్లా అధ్యక్షులు గడ్డమీద బాలరాజు, ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి లు అన్నారు. సోమవారం షామీర్ పేట మండల కేంద్రంలో ప్రింట్ మీడియా సభ్యులకు టియుడబ్ల్యూజే గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి మాట్లాడుతూ టియుడబ్ల్యుజే యూనియన్ లో పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఆదరణ లభిస్తుందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను త్వరిత్తగతిన పరిష్కరించుటకు కృషిచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట మండలం ప్రింట్ మీడియా అధ్యక్షుడు క్యాతం రవి, ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రభాకర్ యాదవ్, ఉపాధ్యక్షులు మంచాల శేఖర్, కోశాధికారి గిరిప్రసాద్, ముఖ్య సలహాదారులు దేశం కృష్ణ, నరసింహారావు, సింగిరెడ్డి వెంకటరెడ్డి, కార్యవర్గ సభ్యులు రవీందర్ గౌడ్, శ్రవణ్ కుమార్, యాదగిరి ( చిన్న ), సభ్యులు శ్రీనివాస్, బాలకృష్ణ, రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలదారులకు నిత్య అన్న ప్రసాద వితరణ



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డు లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్య అన్న ప్రసాద వితరణ 22వ రోజు నిర్వహించారు. శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం అయ్యప్ప సన్నిధానంలో అయ్యప్ప స్వామి మలాదారులకు ఆరుపాక అయోధ్య గౌడ్ పారిజాత కుమారుడు పవన్ కుమార్ గౌడ్ పుట్టినరోజు పురస్కరించుకొని పందుల రాజేష్ గౌడ్ గురు స్వామి, పగిడాల దేవేందర్ రెడ్డి భవాని దంపతుల కుమారులు శ్రీకాంత్ రెడ్డి, ఆకాష్ రెడ్డిలు సోమవారం నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిత్య అన్న ప్రసాద దాతలు మాట్లాడుతూ అయ్యప్ప మాలదారులకు ప్రసాద వితరణ నిర్వహించడం తమ పూర్వ జన్మ సుకృతమని, తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అన్న ప్రసాద దాతల కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలని, ఆయురూ ఆరోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు, శివదీక్ష మాలదారులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద వితరణ నిర్వాహకులు తొర్పునూరి నర్సింహ గౌడ్, సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్, కళ్ళెం నాగరాజు గౌడ్, చెవగోని మహేష్ గౌడ్, వరగంటి వెంకటేష్ గౌడ్, మారగోని గణేష్ గౌడ్, స్వాములు పోల్దాస్ రాజు, చెరుకు రాము గౌడ్, వంగూరి శ్రీను, దాసరి మురళిస్వామి, చెవగోని గణేష్ గౌడ్, మార్గం శేఖర్ యాదవ్, బందారపు శివగౌడ్, ఉష్కాగుల శ్రీశైలం గౌడ్, అందోజు సన్నిధ్ చారి, బొడిగె భాను గౌడ్, చెరుకు చైతన్య, చందు గౌడ్, తొర్పునూరి సాయి, తొర్పునూరి సాయిలుగౌడ్, శివ ప్రసాద్ గౌడ్, కళ్యాణ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పెంచికలపాడు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పన్నాల మల్లికార్జున రెడ్డి నామినేషన్



యాదాద్రి భువనగిరి ప్రజాస్ఫూర్తి: సోమవారం భువనగిరి మండల పెంచికలపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పన్నాల మల్లికార్జున రెడ్డి భారీ ర్యాలీతో నామినేషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది, ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మరియు పెంచికలపాడు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పన్నాల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ఎన్నో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ముందుకు సాగుతుంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయడానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులు,మహిళలు అన్ని రంగాల్లో ముందుండే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది.అదేవిధంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మన గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు సిసి రోడ్లు సహకారంతో మన గ్రామాన్ని ఇంకా అభివృద్ధి పథంలో నడిపిస్తానని కావున నన్ను భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు హేరే కార్ శ్రీను ,సిల్వర్ నర్సింగ్ రావు,అచ్చిరెడ్డి,సిద్ధారెడ్డి, నరసింహ,భూములు బాల్ దే ఐలయ్య మహేష్ సుబ్బరు సిద్దులు రాజు పోశయ్య మహేష్ చిన్నం మహేష్ సిల్వర్ శ్రీను గోపే మైసయ్య క్రాంతి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫిల్మ్ సిటీ... నైట్ సఫారీ... హోటళ్లు!



హైదరాబాద్:రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం వినోదం, పర్యాటక రంగాల్లో పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ఈ క్రమంలో భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో జరగనున్న గ్లోబల్ సమిట్ లో పలు సంస్థలు ఎంఓయూ కుదుర్చుకోనున్నాయి. బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్ హైదరాబాద్‌లో ప్రపంచస్థాయి ఫిల్మ్‌సిటీని ఏర్పాటు చేయనున్నారు. గ్లోబల్ సమిట్ వేదికగా ఆయన రాష్ట్రప్రభుత్వంతో దీనికి సంబంధించి ఎంఓయూ కుదుర్చుకోనున్నారు. రిలయన్స్ గ్రూపు తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి చూపుతోంది. రిలయన్స్‌కు చెందిన వంతారా సంస్థ యానిమల్ రెస్క్యూ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్, వైల్డ్ లైఫ్ కన్జర్వేటరీ, నైట్ సఫారీని ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చింది. ఫుడ్‌లింక్ ఎఫ్అండ్‌బీ హోల్డింగ్స్ కంపెనీ రూ.3 వేల కోట్లతో ఫ్యూచర్ సిటీలో మూడు హోటళ్లు నిర్మించేందుకు ఒప్పందం చేసుకోనుంది.

## జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తోంది

*** టీయూడబ్ల్యూజే కుత్బుల్లాపూర్ అధ్యక్షులు గోలిపల్లి దయాకర్ రెడ్డి**




జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పట్ల తీవ్రమైన నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తోందని టీయూడబ్ల్యూజే కుత్బుల్లాపూర్ అధ్యక్షులు గోలిపల్లి దయాకర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో డిసెంబర్ 3వ తేదీన హైదరాబాద్‌లోని మాసాబ్ ట్యాంక్ వద్ద ఉన్న సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం ముందు భారీ ధర్నా నేపథ్యంలో సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో ఏర్పాటు చేసిన ధర్నా పోస్టర్ ఆవిష్కరణకు ఆయనతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిబాబా, ప్రధాన కార్యదర్శి రెడ్డెబోయిన మల్లేష్ యాదవ్, సలహాదారులు గుంటూరు శేఖర్ తో కలిసి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా జర్నలిస్టుల జీవితాలు ఏ మాత్రం మెరుగుపడలేదని ఆరోపించారు. జర్నలిస్టుల ప్రధాన డిమాండ్లలో అక్రిడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయడం, ఆరోగ్య బీమా పథకాన్ని పునరుద్ధరించడం, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం, వృత్తి కమిటీలను ఏర్పాటు చేయడం, సంక్షోభంలో ఉన్న చిన్న, మధ్యతరగతి పత్రికలను ఆదుకోవడం వంటివి ఉన్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని వారు విమర్శించారు. ప్రభుత్వ వైఖరి పట్ల తీవ్ర అసంతృప్తి నెలకొనడంతో, ఇటీవల రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలని నిర్ణయించాలు ఈ ఆందోళన కార్యక్రమంలో రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని తమ డిమాండ్లను సాధించుకోవాలని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కె. విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణతో పాటు యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరుగు తుందన్నారు. పెద్ద ఎత్తున జర్నలిస్టులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి శర్మ, వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు కలికి మూర్తి, పత్రాల సురేష్ గౌడ్, జర్నలిస్టులు సీహెచ్ శ్రీనివాస్ రెడ్డి,యండి. లియాఖత్ అలీ, జనార్దన్ రెడ్డి, ప్రవీణ్, సైదులు, సంతోష్, రాజిరెడ్డి, సంతోష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగబాబు, నవీన్, అన్వార్, కృష్ణ గౌడ్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల గిరిప్రదక్షిణలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ పవిత్ర పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం, అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈగిరిప్రదక్షిణ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానం వారు ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా అయ్యప్ప స్వాములచే గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిమంది అయ్యప్ప స్వామి మాలదరన భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు.. ఉదయం ఐదు గంటలకు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అయిలయ్య అయ్యప్ప స్వాముల గిరిప్రదక్షిణాన్ని ప్రారంభించారు. వేలాదిమంది అయ్యప్ప స్వామి భక్తులు లక్ష్మీనరసింహస్వామి గోవిందా స్వామియే శరణమయ్యప్ప అంటూ మహా గిరిప్రదక్షిణంలో పాల్గొన్నారు.. గిరి ప్రదక్షిణంలో పాల్గొన్న భక్తులకు నేరుగా గర్భాలయా దర్శనాన్ని కల్పించారు ఆలయ అధికారులు. వచ్చే స్వాములకు కూడా స్వామివారి లడ్డు ప్రసాదాన్ని ఉచితంగా అందజేస్తున్నారు.. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ మాట్లాడుతూ..రాష్ట్ర నలుమూలల నుండి అయ్యప్ప మాల వేసుకున్న భక్తులు వేలాది సంఖ్యలో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి గిరి ప్రదక్షిణలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఇదేవిధంగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.. 1 . బాలుర హాస్టల్ నుండి వడయిగూడెం వరకు సీసీ రోడ్ పోయాలి. అక్కడ నీళ్లు పోవడం ద్వారా వాడాయి గూడెం నుండి పాత గుండ్లపల్లి రాకపోకలు పూర్తిగా బంద్ అయింది.2. స్మశానం వరకు సీసీ రోడ్ పోయాలి.3 బాలుర హాస్టల్ దగ్గర ఉన్న వ్యర్థాలు పూర్తిగా తొలగించాలి.4 అమృత్ స్కీమ్ లో భాగంగా తొవ్విన సీసీ రోడ్ లను తిరిగి నిర్మించాలి.5. అంగడి కింది నుండి హాస్టల్ వరకు స్ట్రీట్ లైట్స్ అమర్చాలి 6. పాతగుండ్లపల్లి, బీసీ కలని, శ్రీరామ్ నగర్ లోని వృద్ధులకు పింఛన్ కేంద్రం ఇక్కడే ఏర్పాటు చేయాలి 7. పురాతన రామాలయం, శివాలయాన్ని పునరుద్ధరించాలి. ఇట్టి కార్యక్రమం లో స్టేట్ సెల్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి మందోజు నరేష్ , కార్యదర్శులు ఆవుల సత్యనారాయణ, దొమ్మాట ప్రభాకర్, ఆలేటి కర్ణ, సీనియర్ నాయకులు భోంగిరి శ్యామ్, తాళ్ల భాస్కర్ రెడ్డి, బండారపు మల్లేష్, దొమ్మాట నరేష్, శివరాత్రి శ్రీశైలం, గాదె వంశీ , సుధగాని శివ, కాలూరి విజయ్,దేవర స్వామి, బొమ్మ నరేష్, ఆలేటి రాజు ,రాపోల్ నవీన్ ,శివరాత్రి వంశీ ,శివరాత్రి రాజు ,శివరాత్రి సాయి ,తేజ ,బోధ సందీప్ ,శివరాత్రి బాబు ,ఆలకుంట్ల చందు ,ఆలకుంట్ల నాగార్జున ,శివరాత్రి చందు, కర్రె శ్యామ్ సంధ ప్రవీణ్, రమేష్ తదితురులు పాల్గొన్నారు.

## రెండు నెలల్లో ఏఐ యూనివర్సిటీ

తెలంగాణ యువతలో కృత్రిమ మేధ (ఏఐ) నైపుణ్యాలను పెంచేందుకు ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలతో కలిసి పనిచేస్తున్నామని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. రెండు నెలల్లో ఏఐ యూనివర్సిటీని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తున్న ఇంజినీర్లు, విద్యార్థులకు అధునాతన సాఫ్ట్‌వేర్ శిక్షణ అందించేందుకు ఇది తోడ్పడుతుందని చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లో కోవాసాంట్ ఏఐ ఇన్నోవేషన్ సెంటర్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కోడింగ్, ఇతర ప్లాట్‌ఫారాల్లో పనిచేస్తున్న వారు ఏఐ నైపుణ్యాలను పెంచుకోక తప్పని పరిస్థితి నెలకొందన్నారు. వారందరికీ ఏఐ యూనివర్సిటీ తగిన విధంగా తోడ్పాటు అందిస్తుందని తెలిపారు.

*** అమెరికా, చైనా, సింగపూర్ లక్షణాలన్నీ హైదరాబాద్‌లో**

టెక్నాలజీ అంటే సిలికాన్ వ్యాలీ (అమెరికా), ఉత్పత్తి కేంద్రంగా చైనా, సుపరిపాలన ఉన్న దేశంగా సింగపూర్ గుర్తింపు పొందాయని.. ఈ మూడు లక్షణాలున్న నగరంగా హైదరాబాద్ రూపొందుతోందని తెలిపారు.

## మద్యం ప్రియులకు శుభవార్త,

*** నేటి నుంచి వైన్స్ లలో లో అన్ని బ్రాండ్ల మద్యం లభ్యం, ఇల్లందులో నూతన మద్యం దుకాణాలు ప్రారంభం..**

ప్రజాస్ఫూర్తి , ఇల్లందు: ఇల్లందు పట్టణంలో నూతన వైన్స్ దుకాణాలు ప్రారంభమయ్యాయి నేటి నుంచి వైన్స్లలో అన్ని బ్రాండ్ల మద్యం లభించనున్నాయి నిన్న, మొన్నటి వరకు సిండికేట్ ప్రభావంతో అత్యధిక మద్యం బ్రాండ్ లు బెల్ట్ షాపులకు తరలించడంతో వైన్స్ లలో మద్యం ప్రియులకు కావాల్సిన బ్రాండ్ లు కొరత ఏర్పడింది. దీంతో మద్యం ప్రియులు తమకు కావలసిన మద్యం కోసం బెల్ట్ షాపులలో ఎమ్మార్పీ ధర కంటే అదనంగా వెచ్చించి కొనుగోలు చేసుకునేవారు ఒక్కో మద్యం బాటిల్ పై రూ నలభై నుంచి 50 అదనంగా చెల్లించి బెల్ట్ షాప్ లలో మద్యం కొనుగోలు చేసే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం సిండికేట్ కాకపోవడంతో వైన్స్ దుకాణాలలో మద్యం ప్రియులకు కావాల్సిన అన్ని బ్రాండ ల్ మద్యం లభిస్తాయని మద్యం ప్రియులు అంటున్నారు, సిండికేట్ అయ్యేందుకు మంతనాలు జరుగుతున్నట్లు సమాచారం ఏది ఏమైనాప్పటికీ సిండికేట్ అయ్యేలోపు మద్యం ప్రియులకు శుభవార్తగా చెప్పుకోవచ్చు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల నూతన కమిటీ ఎన్నిక

**- మండల అధ్యక్షునిగా కడ్తాల యాదగిరి**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండల కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాలతో చౌటుప్పల్ మండలం నూతన కమిటీ ఎన్నుకున్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షునిగా కడ్తాల యాదగిరి (రజక), మండల ప్రధాన కార్యదర్శి అరూర్ శివ కుమార్ (ప్రజాపతి), ఉపాధ్యక్షులుగా పోలేపల్లి ప్రవీణ్ (ప్రజాపతి), ఎర్ర రాజు యాదవ్, కార్యదర్శిగా ఉడుగు మహేష్ గౌడ్, ప్రచార కార్యదర్శిగా ఎలుకరాజు నరేష్ రజక, కోశాధికారిగా రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు జెల్ల సాయి ముదిరాజ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భం గా టి ఆర్ పి నూతన మండల అధ్యక్షుడు కడ్తాల యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్థాపించిన పార్టీలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను కలుపుకొని ముందుకెళ్తామన్నారు. గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో పలువురు చేరిక



యాదగిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి: యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో మూటకొండూర్ మాజీ సర్పంచ్ వడ్డబోయిన శ్రీలత బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.. అనంతరం ముటకొండూరు బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బోట్ల యాదయ్య, మదర్ డైరీ మాజీ చైర్మన్ లింగాల శ్రీఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పల్లా వెంకట్ రెడ్డి, మాజీ డైరెక్టర్ అనంతుల జంగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ భూమండ్ల యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ బొట్ల నరసింహ, కో ఆప్షన్ ఎండి బురాన్, సీనియర్ నాయకులు సిరబోయిన నర్సింగ్ యాదవ్, బొలగని లక్ష్మీనారాయణ గౌడ్, బొట్ల శీను యువజన నాయకులు జివిలికపల్లి వెంకటేష్, నల్ల జాంగిర్, బోట్ల కృష్ణ, వంగగపల్లి నరేష్, కొల్లూరు నరేష్ ,కొల్లూరు రాజు, వంగపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంతుల సాధికారతలో ఇంతింతై...!

హైదరాబాద్: పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్లు, అద్దె బస్సులు... ఇలా మహిళల సాధికారతకు రెండేళ్లలో అనేక కార్యక్రమాలు అమలు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి కావస్తున్న సందర్భంగా మహిళల కోసం చేపట్టిన కార్యక్రమాలు, వాటి అమలుపై ఓ నివేదిక విడుదల చేసింది. అందులోని ముఖ్యాంశాలిలా ఉన్నాయి. మహిళా సాధికారతలో దేశంలోనే తెలంగాణ ఆదర్శంగా నిలిచింది. మహిళల స్వావలంబనతో పాటు వారి రక్షణ, ఆర్థిక భద్రతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిచ్చింది. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండు రోజుల్లోనే 'మహాలక్ష్మి' కింద ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభించింది. ఇది రెండేళ్లుగా మహిళల ఆదరణను చూరగొంది. రోజూ సగటున దాదాపు 30 లక్షల మంది జీరో టికెట్లపై ప్రయాణిస్తున్నారు. ఇప్పటివరకు మహిళలకు రూ.7,600 కోట్లు ఆదా అయింది. రెండో ప్రాధాన్యంగా ఇంటి ఆడబిడ్డలకు ఖర్చు తగ్గించే ఉద్దేశంతో రాయితీపై రూ.500కే గ్యాస్ సిలిండర్‌ను ప్రభుత్వం అందిస్తోంది. దీంతో దాదాపు 45 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి.

**కోటి మందిని కోటీశ్వరులను చేయాలని...:** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరా మహిళాశక్తి మిషన్ 2025 చేపట్టింది. ఇప్పటివరకు ఇందిరా మహిళా శక్తి సంఘాలు గ్రామీణ ప్రాంతాల్లో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో, పట్టణాల్లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పరిధిలో ఉన్నాయి. వేర్వేరు సంస్థల పరిధిలో ఉండటంతో... గ్రామాల్లోని సంఘాల్లో సభ్యులుగా ఉన్నవారు పట్టణాలకు వలస వచ్చినప్పుడు వారికి పథకాలు అందడం లేదు. మరోవైపు, చాలా గ్రామాలు పొరుగున ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విలీనమయ్యాయి. సెర్ప్ పరిధిలోని 33,914 సంఘాలు మెప్మా పరిధిలోకి వెళ్లాయి. అందుకే సంఘాలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చేలా ప్రభుత్వం మెప్మా, సెర్ప్ విలీన ప్రక్రియ చేపట్టింది. కొత్త సభ్యుల నమోదుతో మహిళా సంఘాల సభ్యుల సంఖ్య కోటికి చేరాలని లక్ష్యంగా పెట్టుకుంది. మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.26 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసింది. కొత్తగా 2,25,110 సంఘాలు రూ.4,825.54 కోట్ల విలువైన వ్యాపారాలను ప్రారంభించాయి. 22 జిల్లాల్లో జిల్లా సమాఖ్యలకు ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. 214 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభమయ్యాయి. హైదరాబాద్‌లోని ఐటీ హబ్ మాదాపూర్‌లో మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేసింది. రూ.9 కోట్లతో 106 దుకాణాల సముదాయం నిర్మించి, సంఘాలకు కేటాయించింది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాంలు కుట్టే పనులను సంఘాలకు ప్రభుత్వం అప్పగించింది. కుట్టుకూలీ ఛార్జీలతో వాటికి రూ.30 కోట్ల ఆదాయం సమకూరింది. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలకు రూ.554 కోట్ల విలువైన పాఠశాలల నిర్వహణ, నిర్మాణ పనులను సర్కారు అప్పగించింది. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద మత్స్యశాఖ ద్వారా 32 జిల్లాల్లో మొబైల్ ఫిష్ ఔట్‌లెట్లను ప్రారంభించింది. రూ.10 లక్షల విలువైన వాహనాలను 60 శాతం సబ్సిడీపై అందజేసింది. మహిళా సంఘాలతో పెట్రోలు బంకులను ఏర్పాటు చేయించింది. నారాయణపేట, సంగారెడ్డిలలో జిల్లా సమాఖ్యలు పెట్రోలు బంకులు నిర్వహిస్తూ... లాభాల బాటలో పయనిస్తున్నాయి. దేశంలోనే తొలిసారిగా మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్లను నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించింది. 32 జిల్లాల్లో 64 మెగావాట్ల ప్లాంట్లు ఏర్పాటు చేస్తోంది. మహిళా సమాఖ్యల వద్ద ఉన్న రూ.54 కోట్లతో 600 బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవలే 17 జిల్లా సమాఖ్యల ఆధ్వర్యంలో 151 బస్సులను కొన్నారు. ఆర్టీసీకి అద్దెకివ్వటంతో మహిళా సంఘాలు బస్సులకు యజమానులయ్యాయి.

# ఫిల్మ్‌సిటీ... నైట్ సఫారీ... హోటళ్లు!

* **గ్లోబల్ సమిట్‌లో ఒప్పందాలు చేసుకోనున్న పలు సంస్థలు**

హైదరాబాద్: రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం వినోదం, పర్యాటక రంగాల్లో పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ఈ క్రమంలో భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో జరగనున్న గ్లోబల్ సమిట్‌లో పలు సంస్థలు ఎంఓయూ కుదుర్చుకోనున్నాయి. బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్ హైదరాబాద్‌లో ప్రపంచస్థాయి ఫిల్మ్‌సిటీని ఏర్పాటు చేయనున్నారు. గ్లోబల్ సమిట్ వేదికగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంతో దీనికి సంబంధించి ఎంఓయూ కుదుర్చుకోనున్నారు. రిలయన్స్ గ్రూపు తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి చూపుతోంది. రిలయన్స్‌కు చెందిన వంతారా సంస్థ యానిమల్ రెస్క్యూ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్, వైల్డ్ లైఫ్ కన్జర్వేటరీ,



నైట్ సఫారీని ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చింది. ఫుడ్‌లింక్ ఎఫ్‌అండ్‌బీ హోల్డింగ్స్ కంపెనీ రూ.3 వేల కోట్లతో ఫ్యూచర్ సిటీలో మూడు హోటళ్లు నిర్మించేందుకు ఒప్పందం చేసుకోనుంది.

* **గ్లోబల్ సమిట్‌పై సమీక్షకు వార్‌రూమ్**

గ్లోబల్ సమిట్ ఏర్పాట్లపై ప్రత్యేకంగా ప్రజాభవన్‌లో వార్‌రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. సమిట్ ఏర్పాట్లపై ఆయన సోమవారం వివిధ శాఖల ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ (వీసీ) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమిట్‌లో పాల్గొనే ప్రముఖులకు, దేశ విదేశీ అతిథులకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా నిర్వహిస్తున్న అతిపెద్ద సమిట్‌లో రాష్ట్రానికి చెందిన అన్ని శాఖలు తమ పురోగతిని ప్రదర్శించుకోవాలన్నారు. ప్లీనరీ, ముఖ్యమంత్రి వన్‌టూవన్ సమావేశాలు, వివిధ సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకోవడమే ప్రధాన అంశాలన్నారు. ఈ నెల 13వ తేదీ వరకు సమిట్ కొనసాగుతుందని ఆ రోజు ఉప్పల్ స్టేడియంలో ఫుట్‌బాల్ మ్యాచ్‌తో సమిట్ ముగుస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేశ్ రంజన్, సవ్యసాచి ఘోష్, సంజయ్‌కుమార్, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# 'మేడారం' పనుల్లో నాణ్యత తగ్గితే కఠిన చర్యలు

* **సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరిక**



హైదరాబాద్: మేడారం అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను హెచ్చరించారు. మేడారం అభివృద్ధి పనులపై తన నివాసంలో సీఎం సోమవారం సమీక్ష నిర్వహించారు. రాతి పనులతోపాటు రహదారులు, విద్యుత్తు స్తంభాల ఏర్పాటు, గద్దెల చుట్టూ దారులు, భక్తులు వేచి చూసే ప్రదేశాలు తదితర అంశాలకు సంబంధించిన పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు. పనులు సాగుతున్న తీరుపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌ను పరిశీలించారు. ఆర్‌అండ్‌బీ, విద్యుత్, దేవాదాయ, అటవీ శాఖలు, స్థపతి శివనాగిరెడ్డి మధ్య సమన్వయంతో పనులు సాగాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలకు పెద్దపీట వేయాలని, నిర్దేశిత సమయంలోనే పనులు పూర్తి కావాలని ఆదేశించారు. సమీక్షలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి కె.ఎస్.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, దేవాదాయ శాఖ కమిషనర్ హరీశ్, ఆర్‌అండ్‌బీ ఈఎన్సీ మోహన్‌నాయక్ పాల్గొన్నారు.

## ఈశ్వరీబాయి స్ఫూర్తితో
# మహిళలు రాజకీయాల్లోకి రావాలి

* **స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్**
* **మంత్రి సీతక్కకు ఈశ్వరీబాయి స్మారక పురస్కారం ప్రదానం**




మహిళలు ఈశ్వరీబాయి స్ఫూర్తితో రాజకీయాల్లోకి రావాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, ఈశ్వరీబాయి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆమె జయంత్యుత్సవాన్ని నిర్వహించారు. ట్రస్టు ఛైర్మన్, మాజీ మంత్రి గీతారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి సీతక్కకు ఈశ్వరీబాయి స్మారక పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం అన్ని కులాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మంత్రి వివేక్ మాట్లాడుతూ.. ఈశ్వరీబాయి అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచిన నిఖార్సయిన మానవతావాదన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ... అంబేద్కర్ అంటే ఏమొస్తుందని, దేవుడిని తలుచుకోవాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అంటున్నారని, అందరూ ఒకే దేవుడిని నమ్మాలని ఒత్తిడి తీసుకురావడం రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ ఛైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల, ఎమ్మెల్యే శ్రీగణేశ్, దళిత ఉద్యమనేత జేబీ రాజు, కార్పొరేటర్ విజయారెడ్డి, ఓయూ ప్రొ. లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక చట్టాన్ని సవరించాలి

నారాయణగూడ,: రాష్ట్రంలో అమలవుతున్న పురపాలక చట్టాన్ని ప్రభుత్వం వెంటనే సవరించాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్ద ఉన్న ఛాంబర్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘం గౌరవ సలహాదారు గంగ్రోతు ఈశ్వర్, కార్యదర్శి కప్పరి చందులతో కలిసి ఆయన మాట్లాడారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం పురపాలక చట్టం 2019 తీసుకువచ్చి స్థానిక సంస్థలను పూర్తిగా అపహాస్యం చేసిందన్నారు. స్థానిక సంస్థలపై అధికారాలు, అజమాయిషీని జిల్లా కలెక్టర్లకు అప్పగించడంతో వారు సామంత రాజులుగా



కొనసాగుతూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సీఎం పురపాలక వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో సాంకేతికత పెంచాలి

హైదరాబాద్: శాంతిభద్రతల పరిరక్షణలో సాంకేతికతను పెంచేందుకు రాష్ట్ర పోలీసుశాఖలో ప్రత్యేక సాంకేతిక అభివృద్ధి విభాగం ఏర్పాటు చేయాలని డీజీపీ శివధర్‌రెడ్డి ఆదేశించారు. డీజీపీ (సాంకేతిక సేవలు) ఆధ్వర్యంలో ఇది ఏర్పాటు కావాలన్నారు. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 2047'లో భాగంగా పోలీసు శాఖ భవిష్యత్తు ప్రణాళికకు సంబంధించి డీజీపీ శివధర్‌రెడ్డి సోమవారం తన కార్యాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా



జరిగిన ఈ సమావేశంలో జిల్లాల ఎస్పీలు, కమిషనర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ... "నేర నిరూపణకు సంబంధించి ఫోరెన్సిక్ ఎవిడెన్స్ యాక్ట్ ప్రవేశపెట్టడంపై ముసాయిదా రూపొందించాలి. పోలీసింగ్‌లో సాంకేతిక సేవలకు సంబంధించి ఇన్నోవేటివ్ ఇంక్యుబేటర్ల కోసం టీహబ్‌లో హ్యాకథాన్ నిర్వహించాలి. గ్లోబల్ సమిట్‌లో రాష్ట్ర పోలీసుల శక్తి సామర్థ్యాలు చాటేలా వినూత్న కార్యక్రమాలు చేపట్టాలి" అని ఆదేశించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సంచాలకులు శిఖాగోయల్ మాట్లాడుతూ... "తెలంగాణలో సైబర్ ఫోరెన్సిక్ కేంద్రాల విస్తరణకు సైబర్ కమాండ్ అండ్ ఫ్యూజన్ గ్రిప్ రూపొందిస్తున్నాం. ఎప్పటికప్పుడు సైబర్ మోసాలను గుర్తించే అటానమస్ ఫ్రాడ్ హంటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయబోతున్నాం" అని వెల్లడించారు.

# ప్రాజెక్టులకు తక్కువ వడ్డీతో రుణాలివ్వండి

* **హడ్కో ఛైర్మన్‌కు సీఎం వినతి**

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టులకు తక్కువ వడ్డీతో రుణాలు ఇవ్వాలని హడ్కో ఛైర్మన్ సంజయ్ కులశ్రేష్ఠను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. హైదరాబాద్‌లో సోమవారం హడ్కో ఛైర్మన్ సీఎంతో భేటీ అయ్యారు. తెలంగాణ ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్ మెట్రో విస్తరణ, ప్రాంతీయ వలయ రహదారి,



రేడియల్ రోడ్ల నిర్మాణాలకు తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. గతంలో అత్యధిక వడ్డీ రేటుతో ఇచ్చిన రుణాలకు సంబంధించిన రుణ పునర్వ్యవస్థీకరణ అంశాన్ని కూడా సీఎం ప్రస్తావించారు. సానుకూల వృద్ధి రేటుతో ఉన్న తెలంగాణలో ప్రాజెక్టులకు తక్కువ వడ్డీరేటుతో దీర్ఘకాలరుణాలను ఇవ్వాలని సీఎం కోరగా హడ్కో ఛైర్మన్ సానుకూలంగా స్పందించారు. ఈ నెల 8, 9వ తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు హాజరుకావాలని కులశ్రేష్ఠను సీఎం ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, సీఎం ముఖ్య కార్యదర్శి శ్రీనివాస రాజు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్, హడ్కో ప్రాంతీయ అధికారి సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రవాణ, ట్రాఫిక్ పోలీసులకు ట్రాఫిక్ మేనేజ్మెంట్ శిక్షణ

అధ్యయనం ఒక నిరంతర ప్రక్రియ, అభ్యాసం జీవితాంతం కొనసాగే ప్రయాణం. రోజురోజుకు పుట్టుకొస్తున్న నూతన సాంకేతికతను అందుకోవడం వలన మాత్రమే ఇంజనీరింగ్ సవాళ్లను, నిర్వహణ నైపుణ్యాలను, వివిధ కేస్ స్టడీల అధ్యయనంతో నిర్ణయాల తీసుకునే సామర్థ్యంతో పాటుగా సమయానికి ముందే ప్రాజెక్టులు పూర్తి చేయడం జరుగుతుంది' అని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర రావు అన్నారు. సివిల్ ట్రాన్స్ పోర్టేషన్ ఇంజనీరింగ్, మేనేజిమెంట్ టెక్నాలజీ, క్వాలిటీ అండ్ ప్రొడక్టివిటీ డివిజన్స్ ఏర్పాటు చేసిన డిజిటల్ ట్రాన్సఫార్మేషన్ ఇన్ పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్, పంప్స్ ఆపరేషన్ ఫర్ ఆయిల్ అండ్ గ్యాస్ అప్లికేషన్స్, లీన్ సిక్స్ సిగ్మా గ్రీన్ బెల్ట్ ట్రైనింగ్ కార్యక్రమాలను రామేశ్వర్ రావు సోమవారం కాలేజీలోని కన్వెన్షన్ సెంటర్ లో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన అభ్యర్థులు, వివిధ డివిజన్ హెడ్స్ సమక్షంలో ప్రారంభించారు.





# కరిచేది కుక్కకాదు... పార్లమెంటులో కూర్చున్నవారు

* **వివాదం రేపిన కాంగ్రెస్ ఎంపీ రేణుకాచౌదరి వ్యాఖ్యలు**
* **ఆమెపై కఠిన చర్యలకు భాజపా డిమాండ్**

దిల్లీ: "కరిచేది కుక్కకాదు... పార్లమెంటు లోపల కూర్చున్న వారు'' అంటూ కాంగ్రెస్ ఎంపీ రేణుకాచౌదరి చేసిన వ్యాఖ్యలు సోమవారం శీతాకాల సమావేశాల తొలిరోజు వివాదం రేపాయి. ఓ కుక్కను తీసుకొని ఆమె పార్లమెంటు ఆవరణలోకి రావడంతో భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. దాంతో ఆమె దాన్ని వెనక్కు పంపారు. ఈ సందర్భంగా అక్కడున్న మీడియా సిబ్బంది ఇది ప్రొటోకాల్ ఉల్లంఘన కిందికి రాదా? అని ప్రశ్నించారు. "నేను పార్లమెంటుకు వస్తున్నప్పుడు దారిలో ఒక స్కూటర్, కారు ఢీకొన్నాయి. ఆ సమయంలో కుక్క అక్కడుంది. ఏ వాహనం కిందైనా పడుతుందేమోనని దాన్ని తీసుకొని వచ్చా. ఇందులో ప్రొటోకాల్ ఉల్లంఘన ఎక్కడుంది? ఒకవైపు ఎస్ఐఆర్ నిర్వహించలేక బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్ఏ) చనిపోతుంటే దాన్ని అధికారపక్షం డ్రామాగా అభివర్ణిస్తోంది. మరోవైపు కుక్కను రక్షిస్తే దాన్ని సమస్యాత్మకంగా చిత్రీకరిస్తోంది'' అని రేణుకాచౌదరి అన్నారు. ఆమె వ్యవహారశైలిపై భాజపా సీనియర్ ఎంపీ జగదంబికాపాల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. ఆమెపై సభాధ్యక్షులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మసాలా బాండ్ల కేసు..
## కేరళ సీఎం విజయన్‌కు ఈడీ నోటీసు



పథనంథిట్ట: కేరళ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ బోర్డు (కేఐఐఎఫ్‌బీ) కు సంబంధించిన మసాలా బాండ్ల కేసులో ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) షోకాజ్ నోటీసు జారీ చేసింది. విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం (ఫెమా) నిబంధనలను ఉల్లంఘించారన్న అభియోగాలతో విజయన్‌తోపాటు రాష్ట్ర ఆర్థికశాఖ మాజీ మంత్రి టి.ఎం.థామస్ ఇసాక్, కేఐఐఎఫ్‌బీ సీఈవో కె.ఎం.అబ్రహాంలకు కూడా నోటీసులిచ్చింది. కేరళలో మౌలిక వసతుల ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన నిధుల సమీకరణకు కేఐఐఎఫ్‌బీ 2019 మార్చి నెలలో మసాలా బాండ్లు జారీ చేసింది. వాటి ద్వారా లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నుంచి సుమారు రూ.2,150 కోట్లు సమీకరించింది. అయితే ఆ నిధులను రాష్ట్రంలో భూసమీకరణకు మళ్లించారని, తద్వారా ఆర్బీఐ నిబంధనలను ఉల్లంఘించారని ఈడీ పేర్కొంది. దీనిపై నెల రోజుల్లోపు విజయన్, థామస్ ఇసాక్, అబ్రహాంలు వివరణ ఇవ్వాలని నోటీసుల్లో స్పష్టం చేసింది.

# ధన్‌ఖడ్ ఎందుకు రాజీనామా చేశారు?

* **రాజ్యసభలో ప్రశ్నించిన మల్లికార్జున ఖర్గే**



దిల్లీ: రాజ్యసభ ఛైర్మన్‌గా తొలిసారి సభలో అడుగుపెట్టిన ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు కాంగ్రెస్ పక్ష నేత మల్లికార్జున ఖర్గే స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఛైర్మన్.. ధన్‌ఖడ్ ఆకస్మికంగా వైదొలగడాన్ని ఆయన ప్రస్తావించడంతో అధికారపక్ష సభ్యులు అభ్యంతరం తెలిపారు. సోమవారం సభలో ఖర్గే కొద్దిసేపు మాట్లాడారు. ఇరు పక్షాల మధ్య సమతూకం పాటించాలని, ప్రతిపక్ష సభ్యులు సమస్యలను లేవనెత్తడానికి అవకాశం ఇవ్వాలని కొత్త ఛైర్మన్‌ను కోరారు. రాధాకృష్ణన్.. కాంగ్రెస్ కుటుంబం నుంచి వచ్చిన వారేనని తెలిపారు. సభ సజావుగా సాగడానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా.. జులై 21న ధన్‌ఖడ్ ఆకస్మికంగా రాజీనామా చేయడాన్ని ఖర్గే ప్రశ్నించారు. పార్లమెంటరీ చరిత్రలోనే ఇదో అనూహ్య పరిణామమని అభిప్రాయపడ్డారు. ఆయనకు వీడ్కోలు పలికే కార్యక్రమాన్నీ నిర్వహించకపోవడం తనను బాధించిందని తెలిపారు. తమపై ప్రధాని మోదీ సభ బయట ఆరోపణలు చేశారని, దానికి తాము సభలోనే బదులిస్తామని స్పష్టం చేశారు. ఖర్గే వ్యాఖ్యలతో అధికార పక్ష సభ్యులు భగ్గుమన్నారు. కొత్త ఛైర్మన్‌ను స్వాగతించే కార్యక్రమంలో ధన్‌ఖడ్ పేరును ఖర్గే తీసుకురావడాన్ని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తప్పుబట్టారు. గతంలో ధన్‌ఖడ్‌ను అవమానించిన ఘటనలకు సంబంధించిన సాక్ష్యాలు తమవద్ద ఉన్నాయని స్పష్టం చేశారు. కేంద్రమంత్రి నడ్డా జోక్యం చేసుకుని సభ్యులు మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ధన్‌ఖడ్ ప్రస్తావన అసమంజసమని అభిప్రాయపడ్డారు.



# 21,000 మంది గీతాగానం

హరియాణాలోని కురుక్షేత్రలో జరుగుతున్న అంతర్జాతీయ గీతా మహోత్సవంలో భాగంగా సోమవారం 21,000 మంది విద్యార్థులు గీతాగానం చేసి రికార్డు సృష్టించారు. స్థానిక కేశవ్ పార్కులో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులంతా భగవద్గీతలోని శ్లోకాలను ఆలపించారు. ఇందులో దేశ విదేశాల్లోని లక్షల మంది ఆన్‌లైన్‌ద్వారా భాగస్వాములయ్యారు.

# డిజిటల్ అరెస్టు మోసాలపై సీబీఐ

* **దేశవ్యాప్తంగా ఈ తరహా కేసులపై ఏకీకృత దర్యాప్తు**
* **కీలక ఆదేశాలు జారీచేసిన సుప్రీంకోర్టు**



దిల్లీ: దేశంలో కలకలం సృష్టిస్తున్న డిజిటల్ అరెస్టు మోసాలపై సర్వోన్నత న్యాయస్థానం సోమవారం కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) సహా పలు ప్రభుత్వ విభాగాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. పోలీసు, ఈడీ తదితర సంస్థల అధికారులమంటూ, కోర్టు ఆదేశాల పేరుతోనూ జరుగుతున్న నేరాలపై ఏకీకృత దర్యాప్తు చేపట్టాలని సీబీఐకి సూచించింది. పన్నుల భారం మోపని దేశాల నుంచి మోసాలకు పాల్పడే సైబర్‌నేరగాళ్లను పట్టుకోవడానికి ఇంటర్‌పోల్ సహకారం తీసుకోవాలనీ తెలిపింది. సైబర్ నేరగాళ్ల బ్యాంకు ఖాతాలను జప్తు చేయడానికి కృత్రిమ మేధ (ఏఐ), మెషీన్ లెర్నింగ్ సాంకేతికతలను ఎందుకు వినియోగించడం లేదని భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) ని ప్రశ్నిస్తూ నోటీసు జారీ చేసింది. విపక్షాల పాలనలో ఉన్న పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ సహా..అన్ని రాష్ట్రాలు వాటి భూభాగాల పరిధిలో జరిగిన డిజిటల్ మోసాలపై సీబీఐ దర్యాప్తునకు సమ్మతి తెలిపి సహకరించాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి ధర్మాసనం స్పష్టం చేసింది. హరియాణాకు చెందిన వృద్ధ దంపతుల ఫిర్యాదును సుమోటో పిటిషన్‌గా పరిగణించి సుప్రీంకోర్టు విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే.

**కోర్టు ఆదేశాల్లోని మరిన్ని వివరాలు..**

* సమాచార సాంకేతిక సేవలు అందించే సంస్థలూ దర్యాప్తులో సీబీఐకి సహకరించాలి.
* సైబర్ నేరగాళ్లకు ఉపయోగపడేలా వ్యక్తులకు కానీ, సంస్థలకు కానీ బహుళ సిమ్‌లను టెలికాం సేవల ప్రొవైడర్లు జారీ చేయకుండా టెలికాం శాఖ చర్యలు చేపట్టాలి.
* సీబీఐకి సహకారం అందించేందుకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు... రాష్ట్ర, ప్రాంతీయ స్థాయి సమన్వయ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. నేరగాళ్ల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయాలి.
* మారుపేర్లతో ఖాతాలను నిర్వహించుకునేలా నేరగాళ్లకు సహకరిస్తున్న బ్యాంకు అధికారులపైనా సీబీఐ దర్యాప్తు జరపాలి.
* సైబర్ నేరాలను అరికట్టడానికి సంబంధించి కేంద్ర హోం, టెలికాం, ఆర్థిక, ఎలక్ట్రానిక్స్ ఐటీ శాఖల అభిప్రాయాలను సర్వోన్నత న్యాయస్థానానికి అందజేయాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ధర్మాసనం ఆదేశించింది.

# బ్రహ్మోస్ పరీక్ష విజయవంతం



దిల్లీ: దీర్ఘశ్రేణి సూపర్‌సోనిక్ క్రూజ్ క్షిపణి బ్రహ్మోస్‌ను భారత సైన్యం సోమవారం విజయవంతంగా పరీక్షించింది. బంగాళాఖాతం వెంబడి ఒక ప్రయోగవేదిక నుంచి ఈ అస్త్రం దూసుకెళ్లింది. సైన్యంలోని దక్షిణ విభాగానికి చెందిన బ్రహ్మోస్ యూనిట్ దీన్ని చేపట్టింది. అండమాన్, నికోబార్‌లోని త్రివిధ దళాల విభాగం సమన్వయంతో ఇది సాగింది. తాజా పరీక్షలో ఈ క్షిపణి.. నిర్దేశిత లక్ష్యాన్ని అత్యంత కచ్చితత్వంతో ఛేదించింది. ప్రయోగానికి సంబంధించిన లక్ష్యాలన్నీ నెరవేరాయని ఓ అధికారిక ప్రకటన పేర్కొంది. సైన్యంలోని బ్రహ్మోస్ విభాగాల పోరాట సన్నద్ధతను ఇది చాటిందని వివరించింది. అత్యంత కచ్చితత్వంతో దీర్ఘశ్రేణి దాడుల సామర్థ్యాన్ని పెంచుకునేందుకు భారత సైన్యం సాగిస్తున్న కసరత్తులో తాజా పరీక్ష ఒక మైలురాయి అని వివరించింది. బ్రహ్మోస్ క్షిపణిలో అధునాతన దిక్సూచి, నియంత్రణ వ్యవస్థలు ఉన్నాయి. ఈ అస్త్రాన్ని భారత్, రష్యాలు ఉమ్మడిగా రూపొందించాయి.

# శ్రీలంకలో చిక్కుకున్న భారత పౌరులు స్వదేశానికి తరలింపు



* **హెలికాప్టర్ కూలి పైలట్ మృతి..**

కొలంబో: దిత్వా తుపాను కారణంగా శ్రీలంకలో చిక్కుకుపోయిన భారతీయుల ఆఖరి బృందాన్ని (104 మంది) కేంద్ర ప్రభుత్వం సోమవారం కేరళలోని తిరువనంతపురం విమానాశ్రయానికి చేర్చింది. ఆపరేషన్ సాగర్ బంధులో భాగంగా శ్రీలంకలో సహాయక చర్యలను భారత్ ముమ్మరం చేసింది. చేతక్ హెలికాప్టర్‌లు ఎంతో మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. భారత జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్), హ్యూమానిటేరియన్ అసిస్టెన్స్ అండ్ డిజాస్టర్ రిలీఫ్ (హెచ్ఏడీఆర్) బృందాలు శ్రీలంకలో సహాయక చర్యలు చేపడుతున్నాయి.

వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక సామగ్రి అందించేందుకు వెళ్లిన శ్రీలంక హెలికాప్టర్ కూలి పైలట్ మృతి చెందాడు. వైమానిక దళంలోని ఐదుగురి వ్యక్తులు తీవ్రంగా గాయపడటంతో వారి పరిస్థితి విషమంగా ఉంది. సహాయక చర్యల్లో పాల్గొనేందుకు వెళ్లిన ఐదుగురు నావికులు మృతి చెందారు. వరదల కారణంగా ఆదివారం నాటికి మృతుల సంఖ్య 334కి చేరింది. 370 మంది ఆచూకీ తెలియరాలేదు. దాదాపు లక్ష యాభై వేల మంది ప్రజలు తాత్కాలిక వసతి గృహాల్లో ఆశ్రయం పొందుతున్నారు.



# అయ్యప్ప క్షేత్రానికి 15 రోజుల్లో రూ.92 కోట్లు

తిరువనంతపురం : కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప క్షేత్రానికి ఈ ఏడాది మండలమకరవిలక్కు సీజన్‌లో తొలి 15 రోజుల్లో రూ.92 కోట్ల ఆదాయం వచ్చినట్లు ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు (టీడీబీ) వెల్లడించింది. గతేడాది ఇదే సీజన్‌లో రూ.69 కోట్లు వసూలయ్యాయని, ఈ దఫా ఆదాయం 33.33 శాతం పెరిగిందని పేర్కొంది. ఈ ఏడాది అత్యధికంగా అయ్యప్ప ప్రసాదం విక్రయాల నుంచి రూ.47 కోట్లు సమకూరినట్లు టీడీబీ వివరించింది. హుండీ ఆదాయం గత సంవత్సరంతో పోల్చుకుంటే 18.18 శాతం పెరిగిందని వెల్లడించింది. గతేడాది మండలమకరవిలక్కు సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి నవంబరు 30 వరకు దాదాపు 13 లక్షల మంది భక్తులు అయ్యప్పను దర్శించుకున్నట్లు బోర్డు తెలిపింది.

# సామూహిక వివాహ వేడుకలో సీఎం కుమారుడి పెళ్లి



మన దేశంలో బడాబాబుల పెళ్లిళ్లు ఎంత వైభవంగా జరుగుతాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అలాంటిది ఓ ముఖ్యమంత్రి కుమారుడు అత్యంత సాదాసీదాగా సామూహిక వివాహ వేడుకలో పెళ్లి చేసుకున్నారు. అంతేకాదు ఎలాంటి కానుకలు, హంగూ, ఆర్భాటాలు లేకుండా ఈ తంతు ముగించారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ చిన్న కుమారుడు డాక్టర్ అభిమన్యు తన చిరకాల స్నేహితురాలైన డాక్టర్ ఇషితా పటేల్‌ను ఆదివారం ఉజ్జయినిలో పెళ్లి చేసుకున్నారు. బాబా రామ్‌దేవ్ మంత్రాలు చదువుతుండగా.. పూల దండలు మార్చుకుని.. చాలా సింపుల్‌గా ఈ తతంగాన్ని ముగించారు. వీరితో పాటు మరో 21 జంటలు ఇదే ముహూర్తంలో వివాహం చేసుకుని ఒక్కటయ్యారు. ఈ సామూహిక వివాహ వేడుకలను సన్వారాఖేడిలోని వాకంకర్ వంతెన సమీపంలోని గీతా కాలనీలో నిర్వహించారు.

# వక్ఫ్ ఆస్తుల రిజిస్ట్రేషన్ గడువు పొడిగింపునకు సుప్రీం నిరాకరణ

దిల్లీ: వక్ఫ్ ఆస్తిగా రికార్డుల్లో నమోదు కానప్పటికీ ఏళ్ల తరబడి మతపరమైన కార్యక్రమాలకు ఉపయోగపడుతున్న కారణంగా వక్ఫ్ ఆస్తిగా పరిగణిస్తూ వచ్చిన 'వక్ఫ్ బై యూజర్' ఆస్తులతోపాటు ఇతర వక్ఫ్ ఆస్తులన్నింటినీ ఉమీద్ పోర్టల్ ద్వారా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకునే గడువును పొడిగించేందుకు సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. ఇప్పటికే ఇచ్చిన గడువు ముగిసేలోగా పిటిషనర్లు సంబంధిత ట్రైబ్యునళ్లను ఆశ్రయించి సమస్యను పరిష్కరించుకోవాలని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. 'సెక్షన్ 3బీని మా దృష్టికి తెచ్చారు.




## రాయ్‌పూర్ స్టేడియం..
# అప్పుడు బౌలర్ల హవా.. మరి ఇప్పుడో?

సౌతాఫ్రికాతో జరిగిన తొలి వన్డేలో గెలిచిన టీమ్‌ఇండియా.. రెండో మ్యాచ్‌లోనూ విజయంపై కన్నేసింది. డిసెంబర్ 3న (బుధవారం) రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం రెండో వన్డేకు ఆతిథ్యమివ్వనుంది. సోమవారం సాయంత్రం భారత జట్టు రాయ్‌పూర్‌కు చేరుకుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 20తో కైవసం చేసుకుంటుంది. ఈ స్టేడియంలో భారత్ ఇప్పటివరకు ఒకే మ్యాచ్ ఆడగా అందులో ఘన విజయం సాధించింది. ఆ మ్యాచ్‌లో బౌలర్ల హవా కొనసాగడంతో భారత్ 8 వికెట్ల తేడాతో సూపర్ విక్టరీ అందుకుంది. 2023 జనవరిలో భారత్, న్యూజిలాండ్ ఈ స్టేడియంలో తలపడ్డాయి. టాస్ గెలిచిన టీమ్‌ఇండియా బౌలింగ్ ఎంచుకుంది. మహ్మద్ షమి (3/18), వాషింగ్టన్ సుందర్ (2/7), హార్దిక్ పాండ్య (2/16) విజృంభించడంతో కివీస్ 108 పరుగులకే కుప్పకూలింది. సిరాజ్, శార్దూల్ ఠాకూర్, కుల్‌దీప్ యాదవ్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ఈ స్వల్ప లక్ష్యాన్ని భారత్ రెండు



వికెట్లు కోల్పోయి 20.1 ఓవర్లలో ఛేదించింది. ఓపెనర్లు రోహిత్ శర్మ (51), శుభ్‌మన్ గిల్ (40*) రాణించారు. వన్‌డౌన్‌లో వచ్చిన కోహ్లీ (11) నిరాశపర్చాడు. పిచ్ రిపోర్ట్ రాయ్‌పూర్ పిచ్ సమతుల్యంగా ఉంటుంది. ఇటు బ్యాటర్లకు, అటు బౌలర్లకు అనుకూలిస్తుంది. దీంతో తొలి వన్డే మాదిరిగానే మ్యాచ్ రసవత్తరంగా సాగే అవకాశముంది. ఈ పిచ్‌పై స్పిన్నర్లతోపాటు సీమర్లు ప్రభావం చూపిస్తారు. దేశంలోని పెద్ద గ్రౌండ్లలో ఇది ఒకటి. బౌండరీలు దూరంగా ఉంటాయి. ఈ మ్యాచ్ కోసం భారత్ తుది జట్టులో ఒక మార్పు చేసే అవకాశముంది. ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ స్థానంలో రిషభ్ పంత్ స్పెషలిస్ట్ బ్యాటర్‌గా ప్లేయింగ్ ఎలెవన్‌లోకి రావొచ్చు.

## జట్టు ఎంపికలో
## ఏదో తప్పు జరుగుతోంది : రవిచంద్రన్ అశ్విన్

దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి వన్డేలో పేస్ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డికి తుది జట్టులో చోటు దక్కలేదు. నితీశ్‌కు బదులుగా స్పిన్ ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌కు అవకాశమిచ్చారు. హార్దిక్ పాండ్య అందుబాటులో లేని వేళ నితీశ్‌ను సిరీస్‌కు ఎంపిక చేసి ప్లేయింగ్ ఎలెవన్‌లోకి ఎందుకు తీసుకోవడం లేదని మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశ్నించాడు. జట్టు ఎంపికలో ఏదో తప్పు జరుగుతోందని అశ్విన్ వ్యాఖ్యానించాడు. 'హార్దిక్ పాండ్య జట్టులో లేకపోయినా నితీశ్ కుమార్ రెడ్డికి ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కలేదంటే కచ్చితంగా జట్టులో ఎంపికలో ఏదో తప్పుగా జరుగుతోందని అర్థమవుతోంది. నితీశ్‌ని ఎందుకు ఎంపిక చేశారు? హార్దిక్ లేని లోటును అతను పూడ్చగలడు. అవకాశాలిస్తూ పోతే



మెరుగవుతాడు. కానీ, ఈ తుది జట్టులో నితీశ్‌కు చోటు లభించకపోతే జట్టు ఎంపికపై సమీక్షించాల్సి ఉంటుంది' అని అశ్విన్ పేర్కొన్నాడు. ఇటీవల కాలంలో టీమ్‌ఇండియా వన్డేల్లో, టీ20ల్లో దూకుడుగా బ్యాటింగ్ చేస్తోంది. మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ కృషితో ఇది సాధ్యమైందని అశ్విన్ అన్నాడు. భారత్, సౌతాఫ్రికా మధ్య బుధవారం (డిసెంబర్ 3న) రాయ్‌పూర్ వేదికగా రెండో వన్డే జరగనుంది.

## ఆ మ్యాచ్ ముగియగానే..
# వాట్సాప్‌లో వెయ్యి మెసేజ్‌లు: జెమీమా రోడ్రిగ్స్

భారత మహిళల క్రికెట్ జట్టు 2025 ప్రపంచ కప్ సాధించడంలో జెమీమా రోడ్రిగ్స్ కీలకపాత్ర పోషించింది. ముఖ్యంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీ ఫైనల్‌లో జెమీమా (127 నాటౌట్; 134 బంతుల్లో) శతకం బాదడంతో భారత్ 339 పరుగుల ఛేదనతో ప్రపంచ రికార్డు సృష్టించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రోడ్రిగ్స్.. ఆసీస్‌తో సెమీస్ తర్వాత తన ఫోన్‌లో వాట్సప్‌ను అన్‌ఇన్‌స్టాల్ చేసినట్లు వెల్లడించింది. వందల సంఖ్యలో మెసేజ్‌లు రావడంతో అలా చేశానని పేర్కొంది. 'సెమీ ఫైనల్‌లో సూపర్



ఇన్నింగ్స్ తర్వాత నా ఫోన్ మోగుతూనే ఉంది. నాకు ఎక్కడెక్కడి నుంచో కాల్స్ వస్తున్నాయి. వారికి నా నంబర్ ఎలా తెలిసిందో కూడా నాకు తెలీదు. నేను ఎక్కువ చేసి చెప్పుకోవడం లేదు. కానీ, నాకు 1000 వాట్సాప్ మెసేజ్‌లు వచ్చాయి. వాటన్నింటికి నేను స్పందించలేకపోయాను. ఎందుకంటే ఆ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. నాకు చాలా భావోద్వేగాలు ఉన్నాయి. అంతేకాకుండా టోర్నమెంట్ ముగియలేదు. నేను ఫైనల్‌కు సిద్ధమవుతున్నాను. నేను అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాను. భారత్ ఫైనల్‌కు చేరుకుంది. కానీ, మేం ఇంకా ప్రపంచ కప్ ఫైనల్ గెలవాలి. ఇవన్నీ ఆలోచిస్తున్న తరుణంలో మెసేజ్‌ల సంఖ్య మరింత ఎక్కువైపోయింది. దీంతో నా సన్నిహితులకు కాల్ లేదా సాధారణ సందేశాలతో టచ్‌లో ఉందని చెప్పి వాట్సప్‌ను అన్‌ఇన్‌స్టాల్ చేశా. వరల్డ్ కప్ ఫైనల్ ముగిసేవరకు వాట్సప్‌ను ఇన్‌స్టాల్ చేయలేదు. సోషల్ మీడియాకు కూడా దూరంగా ఉన్నా. బహుశా సెమీస్ తర్వాత ఓ పోస్ట్ పెట్టి ఉండొచ్చు. కానీ, ఫైనల్ వరకు సోషల్ మీడియాకు దూరంగా ఉన్నా. ప్రపంచ కప్ తర్వాత నేను మళ్లీ ఎప్పటిలా సామాజిక మాధ్యమాల్లో యాక్టివ్‌గా ఉన్నా. నా సోషల్ మీడియా అకౌంట్లలో మొత్తం సెమీ ఫైనల్స్ లేదా భారత్ ప్రపంచ కప్ గెలిచిన పోస్టులే ఉన్నాయి. నేను అలాంటి దృశ్యాన్ని ఎప్పుడూ చూడలేదు' అని జెమీమా రోడ్రిగ్స్ పేర్కొంది.

## హార్దిక్ పాండ్యకు లైన్ క్లియర్.. SMATలో ఆడనున్న ఆల్‌రౌండర్!

భారత స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టనున్నాడు. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (CoE)లో ఇంటెన్సివ్ రిహాబ్ బ్లాక్‌ను హార్దిక్ పూర్తిచేసుకున్నాడు. ఈ ఏడాది జరిగిన ఆసియా కప్ సూపర్ 4లో శ్రీలంకతో మ్యాచ్ సందర్భంగా అతడు గాయపడ్డాడు. దీంతో తర్వాత జరిగిన మ్యాచ్‌లకు దూరమయ్యాడు. అక్టోబర్ 14న CoEలో చేరిన పాండ్య.. ఆరు వారాలపాటు మెడికల్, స్పోర్ట్స్ సైన్స్ స్టాఫ్ పర్యవేక్షణలో ఉన్నాడు. అతను పూర్తి ఫిట్‌గా ఉన్నట్లు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్లియరెన్స్ ఇచ్చింది. బౌలింగ్ చేయడానికి కూడా ఓకే చెప్పింది. దీంతో ప్రస్తుతం జరుగుతున్న సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో హార్దిక్ బరోడా తరఫున బరిలోకి దిగనున్నాడు. డిసెంబరు 2న పంజాబ్, డిసెంబర్ 4న గుజరాత్‌తో మ్యాచ్ ఆడే ఛాన్స్ ఉంది. డిసెంబర్ 9 నుంచి భారత్, సౌతాఫ్రికా మధ్య ఐదు టీ20ల సిరీస్ మొదలుకానుంది. ఈ సిరీస్‌కు పాండ్యను ఎంపిక చేయడం ఖాయంగా కనిపిస్తోంది.




## AI ఇంటిగ్రేషన్‌తో మెటా స్మార్ట్‌గ్లాసెస్
## 12MP కెమెరా.. 48 గంటల బ్యాటరీ

కృత్రిమ మేధ అనుసంధానంతో వచ్చిన ఓక్లీ మెటా స్మార్ట్ గ్లాసెస్ ఇప్పుడు భారత మార్కెట్లో అందుబాటులోకి వచ్చాయి. ప్రముఖ క్రీడా పరికరాల తయారీ సంస్థ ఓక్లీ భాగస్వామ్యంతో మెటా ఈ గ్లాసెస్‌ను తీసుకొచ్చింది. వీటితో హైక్వాలిటీ వీడియోలు, ఫొటోలు తీయొచ్చు. దీనిలోని వాయిస్ అసిస్టెంట్ ద్వారా అనేక పనులు సులభంగా చేసేయొచ్చు.

**ఓక్లీ మెటా గ్లాసెస్ ధర**

మెటా AI సపోర్ట్‌తో పనిచేసే ఓక్లీ మెటా HSTN గ్లాసెస్ ప్రారంభ ధర రూ.41,800. ఈ ధర క్లియర్ , ప్రిజమ్ వేరియంట్లకు వర్తిస్తుంది. ప్రిజమ్ పోలరైజ్డ్ లెన్స్ ఉన్న మోడల్ ధర రూ.44,200. ప్రిజమ్ ట్రాన్సిషన్ లెన్స్ ఉన్న గ్లాసెస్‌ను రూ.47,600కు కొనుగోలు చేయొచ్చు. దేశంలోని అన్ని ప్రముఖ ఆప్టికల్, ఐవేర్ రిటైలర్లు, సన్‌గ్లాస్ స్టోర్లలో ఇవి విక్రయానికి



అందుబాటులో ఉంటాయి.

**ఓక్లీ మెటా గ్లాసెస్ ఫీచర్లు**

ఓక్లీ మెటా గ్లాసెస్‌లో 12 మెగాపిక్సెల్ కెమెరా ఉంది. ఇది 3కే వీడియో రిజల్యూషన్‌లో సెకనుకు 30 ఫ్రేమ్‌ల వేగంతో వీడియోలను రికార్డు చేయగలదు. వీడియో రికార్డింగ్ కోసం ఇందులో స్టాండర్డ్, స్లో మోషన్, హైపర్‌లాప్స్ వంటి మోడ్‌లు ఉన్నాయి. వినియోగదారులు 3024 x 4032 పిక్సెల్స్ రిజల్యూషన్‌లో ఫొటోలు కూడా తీయొచ్చు.

## అధిక పింఛనుకు 17.49 లక్షల దరఖాస్తులు..
# 99% పరిష్కారం!

దిల్లీ: ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (EPFO) ద్వారా అధిక పింఛను (Higher pension) కోసం వచ్చిన దరఖాస్తుల్లో దాదాపు 99 శాతం పరిష్కారమయ్యాయి. ఈ విషయాన్ని కేంద్ర కార్మిక శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే సోమవారం పార్లమెంటులో వెల్లడించారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఈ ప్రక్రియను వేగవంతం చేశామని తెలిపారు.

*** మొత్తం 17.49 లక్షల దరఖాస్తులు**

అధిక పింఛను (Higher pension) కోసం పెన్షనర్లు, సభ్యుల నుంచి మొత్తం 17.49 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 15.24 లక్షల అప్లికేషన్లను యజమానులు 2025 జనవరి 31 వరకు EPFOకు పంపారు. ఈ ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు మొత్తం 4,27,308 మందికి డిమాండ్ లెటర్లు జారీ చేశారు. అయితే, ఆ తరువాత 34,060 కేసులు అనర్హమని తేలాయి. దీనికి ముఖ్య కారణం, డిమాండ్ చేసిన మొత్తాన్ని జమ చేయకపోవడమే.



మొత్తం దరఖాస్తుదారుల్లో 2,33,303 మంది వారి సమ్మతిని తెలియజేశారు. వీరిలో 96,274 మంది ఉద్యోగాల్లో కొనసాగుతుండగా 1,37,029 మంది ఇప్పటికే పదవీ విరమణ చేశారు. రిటైర్ అయిన వారిలో 1,24,457 మందికి పెన్షన్ చెల్లింపు ఉత్తర్వులు (PPO) ఇప్పటికే జారీ అయ్యాయి. మరో 12,572 PPOలు తుది దశలో ఉన్నాయని మంత్రి సభకు తెలిపారు.

**ఏంటీ అధిక పింఛను అంశం..**

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (EPFO) నిర్వహించే ఉద్యోగుల పెన్షన్ పథకం (EPS) 1995 కింద పెన్షన్ లెక్కించడానికి, ఒక ఉద్యోగి వేతనాన్ని నెలకు రూ.15,000కు పరిమితం చేశారు. దీని అర్థం, ఎవరైనా ఉద్యోగి రూ.15,000 కంటే ఎక్కువ జీతం తీసుకున్నా, ఆ మొత్తంలో 8.33 శాతం (యజమాని వాటా) మాత్రమే పెన్షన్ ఫండ్‌కు జమ అవుతుంది. దీంతో, అధిక వేతనాలు పొందే వారికి కూడా తక్కువ పెన్షన్ వచ్చేది. ఈ పరిమితిని సవాలు చేస్తూ, ఉద్యోగులు తమ వాస్తవ వేతనం (Full salary)పై అంటే, పరిమితి లేకుండా మొత్తం జీతంపై పెన్షన్ ఫండ్‌కు అధికంగా వాటా చెల్లించడానికి, తద్వారా పదవీ విరమణ తర్వాత అధిక పింఛను పొందడానికి అనుమతించాలని ఉద్యోగులు కోరుకున్నారు. ఈ అంశమే వివాదానికి మూలమైంది.

*** ప్రభుత్వ బ్యాంకులు నాలుగేనా?.. మెగా విలీనం దిశగా కేంద్రం అడుగులు!**

**సుప్రీంకోర్టు తీర్పు**

ఈ వివాదంపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు, 2022 నవంబర్ 4న కీలక తీర్పు ఇచ్చింది. ఉద్యోగులు, వారి యజమానులు సంయుక్తంగా (Joint Option) దరఖాస్తు చేసుకుంటే అధిక వేతనంపై (రూ.15,000 పరిమితిని పరిగణలోకి తీసుకోకుండా) పెన్షన్ ఫండ్‌కు వాటాలు చెల్లించడానికి అనుమతించాలని సుప్రీంకోర్టు EPFOను ఆదేశించింది. ఈ తీర్పు ద్వారా, గతంలో పరిమితి వల్ల తక్కువ పింఛను పొందుతున్న లేదా పొందబోతున్న ఉద్యోగులకు, అధిక వేతనంపై పూర్తి వాటా చెల్లించే అవకాశం లభించింది. దీంతో తమ పదవీ విరమణ తర్వాత మెరుగైన పెన్షన్ పొందేందుకు వీలు కలిగింది.

# అదానీ గ్రూప్‌లో LIC పెట్టుబడుల్లో మా జోక్యం లేదు: నిర్మలా సీతారామన్

దిల్లీ: అదానీ గ్రూప్ కంపెనీల్లో ఎల్ఐసీ పెట్టుబడుల విషయంలో తమ జోక్యం లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. తమ శాఖ తరఫున ఎలాంటి సలహాలు గానీ, ఆదేశాలు గానీ ఇవ్వలేదని స్పష్టంచేశారు. పెట్టుబడుల విషయంలో ప్రామాణిక నిర్వహణ ప్రక్రియను అనుసరించి ఎల్ఐసీనే పెట్టుబడులపై నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ మేరకు లోక్‌సభలో ఆమె లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడుల విషయంలో ఎల్ఐసీకి ఆర్థిక మంత్రిత్వశాఖ నుంచి ఆదేశాలు



వచ్చాయంటూ అమెరికాకు చెందిన వాషింగ్టన్ పోస్ట్ అక్టోబర్ నెలలో ఓ కథనం వెలువరించింది. దీన్ని ఎల్ఐసీ తోసిపుచ్చింది. పెట్టుబడులు అనేవి తమ సొంత నిర్ణయమని పేర్కొంది. ఈ నేపథ్యంలో పార్లమెంట్‌లో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు నిర్మలా సీతారామన్ బదులిచ్చారు. ఎల్ఐసీ పెట్టుబడులపై సొంతంగా నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఐఆర్‌డీఏఐ, ఆర్‌బీఐ, సెబీ నిబంధనలు అనుసరించి ఈ పెట్టుబడులపై ఈ నిర్ణయాలు ఉంటాయని చెప్పారు. ఎల్ఐసీ బీఎస్ఈ, ఎన్ఎస్ఈలో లిస్టయిన టాప్ 500 కంపెనీల్లో ఎల్ఐసీకి పెట్టుబడులు ఉన్నాయని నిర్మలా సీతారామన్ అన్నారు. వీటిల్లో పెద్ద పెద్ద కంపెనీల్లో పెద్దమొత్తంలో పెట్టుబడులు ఉన్నాయని పేర్కొన్నారు. 2025 సెప్టెంబర్ 30 నాటికి నిఫ్టీ 50 కంపెనీల్లో ఎల్ఐసీ పెట్టుబుల విలువ రూ.4.30 లక్షల కోట్లు అని, మొత్తం పెట్టుబడుల్లో 45.85 శాతం వాటాకు సమానమని పేర్కొన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో రూ.40,901.38 కోట్లు, ఇన్ఫోసిస్‌లో రూ.38,846.33 కోట్లు, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో రూ.31,926.89 కోట్లు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో రూ.31,664.69 కోట్లు, హిందుస్థాన్ యూనిలీవర్‌లో రూ.30,133 కోట్లు చొప్పున పెట్టుబడులు ఉన్నాయని తెలిపారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు అత్యధికంగా రూ.49,149.14 కోట్లు డెట్ రూపంలో ఇచ్చిందని పేర్కొన్నారు.






# వెంకీ సినిమాపై బజ్

త్రివిక్రమ్ శ్రీనివాస్, విక్టరి వెంకటేశ్ కాంబినేషన్‌లో వచ్చిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి వంటి మూవీస్ బ్లాక్ బస్టర్ అయిన విషయం తెలిసిందే. తాజాగా వారి కాంబినేషన్‌లో వస్తున్న మూడో ప్రాజెక్టుపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమా టైటిల్ గురించి సోషల్ మీడియాలో రూమర్ వైరల్ నడుస్తోంది. అధికారికంగా ధృవీకరించనప్పటికీ 'బంధు మిత్రుల అభినందనలతో' టైటిల్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. అంతే కాదు. రెండో ఆప్షన్‌గా 'వెంకటరమణ కేరాఫ్ ఆనందనిలయం' టైటిల్ గురించి కూడా పుకార్లు వినిపిస్తున్నాయి. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీనిధి శెట్టి భాగమయ్యారని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయి. టైటిల్ చూస్తే ఇది పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అని తెలుస్తోంది.



# యూట్యూబ్‌ను షేక్ చేస్తున్న విలేజ్ కుకింగ్

తమిళనాడు కేంద్రంగా దక్షిణాది వంటకాల తయారీని వివరించే యూట్యూబ్ చానల్ విలేజ్ కుకింగ్ ఇది. వారు బహిరంగ ప్రదేశాలలో సంప్రదాయ గ్రామీణ వంటకాలను ఎలా తయారు చేయాలో చూపిస్తుంటారు. 3 కోట్ల మంది సబ్‌స్క్రైబర్‌లను కలిగి ఉంది. మొదటి డైమండ్ క్రియేటర్ అవార్డును అందుకున్న మొదటి తమిళ యూట్యూబ్ ఛానల్‌గా ఇది నిలిచింది .తమిళనాడులోని పుదుకోట్టై జిల్లా చిన్నవీరమంగళం గ్రామానికి చెందిన ఒక కుటుంబం ఈ చానల్ ను నిర్వహిస్తోంది. వీరిలో సోదరులు వి. సుబ్రమణియన్ (కెమెరా మెన్), వి. అయ్యనార్, వి. మురుగేసన్, వారి బంధువు టి. ముత్తుమాణికం, వారి బావమరిది జి. తమిళ్‌సెల్వన్ ఉన్నారు. వాళ్ల తాత, మాజీ చెఫ్ ఎం. పెరియతంబి వీరికి టీం లీడర్‌గా ఉన్నారు. తమిళ్‌సెల్వన్ 2018లో దీన్ని ప్రారంభించారు. పెద్దఎత్తున వంటలు చేస్తూ పోస్టు చేసేవారు. నెమ్మదిగా ఆదరణ పెరుగుతున్న క్రమంలో 2021 అసెంబ్లీ ఎన్నికల వేళ రాహుల్ గాంధీ ఛానల్ సభ్యులతో కలిసి వంట చేసిన వీడియో వైరల్‌గా మారి కోటి సబ్‌స్క్రైబర్లను పొందింది. తాజాగా 3 కోట్లు దాటింది. ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ ఫుడ్ వీడియోలను అప్‌లోడ్ చేసే ఛానళ్ల జాబితాలో నాల్గో స్థానంలో నిలిచింది.

# పెళ్లి చేసుకున్న సమంత–రాజ్

టాలీవుడ్ నటీమణి సమంత, దర్శకుడు రాజనిడమోరు ఇవాళ ఉదయం వివాహ బంధంలో ఒక్కటయ్యారు. కోయంబత్తూరు ఈషా ఫౌండేషన్ ఆవరణలో ఉన్న లింగభైరవీ ఆలయంలో వివాహం చేసుకున్నారు. వీళ్లిద్దరూ గత కొంత కాలంగా డేటింగ్ లో ఉన్నారు.ఈ విషయాన్ని ఇన్ స్టా గ్రాం వేదికంగా స్వయంగా సమంత ప్రకటించారు. నిడిమోరు దర్శకుడిగా, నిర్మాతగా దూసుకుపోతున్నాడు. అతడు డీ2ఆర్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ది ఫ్యామిలీ మ్యాన్, ఫర్జీ, గన్స్ & గులాబ్స్ సిరీస్‌లు నిర్మించాడు. రాజ్ నిడిమోరు స్వస్థలం ఏపీలోని తిరుపతి. కాగా సామ్, రాజ్‌కు మధ్య ఫ్యామిలీ మ్యాన్ 2 వెబ్ సిరీస్ నుంచి స్నేహం చిగురించింది. ఆ తర్వాత వీరి స్నేహం ప్రేమగా మారింది. సమంతతో విడిపోయాక ఇటీవలే నాగచైతన్య శోభితను వివాహం చేసుకున్న విషయం తెలిసిందే.

## హాట్ టాపిక్‌గా శ్యామలి వ్యాఖ్యలు

పెళ్లి విషయంపై సమంత గానీ, రాజ్ గానీ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. రాజ్ నిడిమోరు మాజీ భార్య శ్యామలి సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్య అగ్నికి ఆజ్యం పోసినట్టుగా మారింది. "తెగించిన వ్యక్తులు అలాంటి పనులే చేస్తారు" అని ఆమె పెట్టిన పోస్ట్ చుట్టూ భారీ చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో సమంత - రాజ్ పెళ్లి వార్తలపై మరింత సందేహాలు, ఊహాగానాలు మొదలయ్యాయి.





# సినిమాలను అలా అంచనా వేయడం దురదృష్టకరం

: ఆమిర్ ఖాన్



బాక్సాఫీస్ నంబర్ల ఆధారంగా సినిమా ఫలితాన్ని అంచనా వేయడం దురదృష్టకరమని బాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఆమిర్ ఖాన్ అన్నారు. గతంలో ఇలాంటి పరిస్థితి లేదని, ఇప్పుడు ఆ నంబర్లకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపారు. ఒకప్పుడు సినిమాల్లోని సన్నివేశాలు, పాటల ఆధారంగా బాగుందా లేదా? అని నిర్ణయించేవారని గుర్తుచేశారు. ''బాక్సాఫీస్ నంబర్ల విషయంలో దర్శకనిర్మాతలు పారదర్శకత పాటించాలి. ఎన్ని స్క్రీన్‌లలో రిలీజ్ చేశారు.. ఎంత కలెక్షన్లు వచ్చాయనే ప్రతి విషయం ప్రేక్షకులకు తెలియాలి. విదేశాల్లో అలాంటి పద్ధతే ఉంది. గతంలో నేను వీటి గురించి ఎప్పుడూ ఆలోచించలేదు. కానీ, ఇప్పుడు ప్రేక్షకులకు దీనిపై ఆసక్తి పెరిగింది కాబట్టి నేను కూడా ఆలోచిస్తున్నా. నంబర్ల ఆధారంగా సినిమా ఫలితాలను అంచనా వేయడం మాత్రం దురదృష్టకరం. అంచనాలు ఎలా ఉన్నప్పటికీ మంచి సినిమాలను మాత్రమే ప్రేక్షకులు ఎప్పటికీ గుర్తుంచుకుంటారు'' అని ఆమిర్ స్పష్టం చేశారు. ఇక ఇటీవల మరణించిన బాలీవుడ్ హీరో ధర్మేంద్రతో ఉన్న అనుబంధాన్ని ఆమిర్ గుర్తుచేసుకున్నారు. ఆయనను కలవడం తన జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని క్షణమని చెప్పారు. తన చిన్న కుమారుడిని కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు.

## పెళ్లి చేసుకోవాలని నేను సలహా ఇవ్వను :



ఇంటర్నెట్ డెస్క్: ప్రస్తుతం ఉన్న జనరేషన్‌కు తాను వివాహం గురించి సలహాలు ఇవ్వబోనని నటి జయా బచ్చన్ అన్నారు. జీవితాన్ని ఆస్వాదించాలని వారికి చెబుతానన్నారు. సినీ, రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేసుకున్న జయా బచ్చన్ తాజాగా ఈతరం పిల్లల గురించి 'వి ది విమెన్' కార్యక్రమంలో పాల్గొన్నారు. తన మనవరాలు నవ్య నవేలి నందా వివాహం గురించి మాట్లాడారు. ''నవ్య ఇప్పుడే పెళ్లి చేసుకోవడం నాకు ఇష్టం లేదు. జీవితాన్ని పూర్తిగా ఆస్వాదించాలని చెబుతాను. ఆమెకు మరికొన్నిరోజుల్లో 28 సంవత్సరాలు నిండుతాయి. నేటి తరం పిల్లలకు మనం సలహాలు ఇవ్వలేం. ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. చిన్నపిల్లలు చాలా తెలివైన వారు. అన్ని విషయాల్లో మనల్ని మించిపోయారు. ఇక, వివాహం అంటే ఇలానే ఉండాలి అని చట్టబద్ధమైన నిర్వచనాలు లేవు. అలా నిర్వచించాల్సిన అవసరం కూడా లేదు. ఒకరికొకరు కష్టసుఖాల్లో తోడుండాలంతే'' అని జయా బచ్చన్ తెలిపారు. అమితాబ్‌జయా బచ్చన్ మనవరాలు నవ్యకు సోషల్‌మీడియాలో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఆమె సినిమాల్లోకి వచ్చే అవకాశం ఉందని ఇప్పటికే పలు సందర్భాల్లో వార్తలు రాగా.. అందులో నిజం లేదని, తనకు యాక్టింగ్ అంటే ఇష్టం లేదని నవ్య ఓ సందర్భంలో స్పష్టం చేశారు. తన స్నేహితులతో కలిసి 'ఆరా హెల్త్' అనే ఆన్‌లైన్ హెల్త్‌కేర్ పోర్టల్‌ను ప్రారంభించారు. మహిళల కోసం ప్రత్యేకంగా ప్రారంభించిన ఈ ఆన్‌లైన్ వేదికగా ఎన్నో శారీరక, మానసిక రుగ్మతలకు పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తున్నారు.

# అప్పుడు ధనుష్.. ఇప్పుడు శ్రేయస్ అయ్యర్..

## డేటింగ్ రూమర్స్‌పై స్పందించిన మృణాల్

టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ (Shreyas Iyer)తో తాను డేటింగ్‌లో ఉన్నట్లు వచ్చిన రూమర్స్‌పై మృణాల్ ఠాకూర్ (Mrunal Thakur) స్పందించారు. 'ఇలాంటి రూమర్స్ వినడానికి కూడా హాస్యాస్పదంగా ఉంటాయి. వాళ్లు వార్తలు సృష్టిస్తుంటారు. వాటిని చూసి నేను నవ్వుకుంటాను. ఫ్రీ పీఆర్ స్టంట్స్ ఇవి' అంటూ సోషల్ మీడియా వేదికగా తనపై జరిగిన ప్రచారానికి చెక్ పెట్టారు. ఇంతకుముందు.. నటుడు ధనుష్ (Dhanush)తో ఆమె రిలేషన్‌లో ఉన్నట్లు ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. ధనుష్ తనకు మంచి స్నేహితుడంటూ అప్పుడే ఆ ప్రచారాన్ని మృణాల్ ఖండించారు. మృణాల్‌పై రూమర్స్ రావడం ఇదే తొలిసారి కాదు. ఓ టాలీవుడ్ నటుడిని మృణాల్ వివాహం చేసుకోనున్నారంటూ కొంతకాలం క్రితం నెట్టింట చర్చ జరిగింది. తన మూవీ (జెర్సీ హిందీ రీమేక్) ప్రమోషన్స్‌లో మాట్లాడుతూ ఓ ప్రముఖ క్రికెటర్‌పై అభిమానం వ్యక్తం చేయగా.. ఆ క్రీడాకారుడితో ఆమెకు రిలేషన్‌షిప్ ఉన్నట్లు జాతీయ మీడియాలో వార్తలు రావడం గమనార్హం. సినిమాల విషయానికొస్తే.. 'సన్నాఫ్ సర్దార్ 2'తో ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకొచ్చారు మృణాల్. బాలీవుడ్‌లో వరుస అవకాశాలు అందుకుంటున్నారు. 'దో దీవానే శహర్ మే' సహా మరో రెండు హిందీ చిత్రాలతో బిజీగా ఉన్నారు. తెలుగులో అడివి శేష్ సరసన నటిస్తున్న 'డెకాయిట్' హిందీలోనూ విడుదల కానుంది. అల్లు అర్జున్- అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమాలో ఓ హీరోయిన్‌గా మృణాల్ ఎంపికైనట్లు వార్తలొచ్చాయి. దీనిపై అధికారిక ప్రకటన లేదు.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.